
తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :24 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం జులై 19, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur





## రాసిపెట్టుకో..మరో పదేళ్లు మాదే

# అధికారం

పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా...

రాయలసీమ లిఫ్టు చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే

పాలమూరును పచ్చగా చేసి చూపించే బాధ్యత తీసుకున్నా

ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం

ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపాం

కొల్హాపూర్ పర్యటనలో సిఎం రేవంత్ ఉద్ఘాటన

**కొల్హాపూర్,జూలై 18(తెలుగు వెలుగు):** పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరుప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా మిగతా2లో...



## పదేళ్లుగా మా బావను

# వెంటాడుతున్నారు

- రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,జూలై 18(తెలుగు వెలుగు):** గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీటు దాఖలు చేసింది. తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా మిగతా2లో...


2లో

## ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి

## వేగంగా కాజీపేట

# రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు

పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్వినీ వైష్ణవ్

యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం

మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,18(తెలుగు వెలుగు):** వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. మిగతా2లో...



## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు

# ఎన్‌కౌంటర్

- ఆరుగురు మావోలు హతమైనట్లు ప్రకటన

**రాయ్‌పూర్, 18(తెలుగు వెలుగు):** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మిగతా2లో...


2లో

## టిడిపికి అశోక్ గజపతిరాజు రాజీనామా..!

## ఒక్క కేసులోనూ ఆధారం

# చూపడం లేదు

లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్

సిఎం రేవంత్‌పై కెటిఆర్ మరోమారు విమర్శలు



**ఖమ్మం, 18(తెలుగు వెలుగు):** తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్త చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్‌ను కలవలేదు.. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మిగతా2లో...



## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో

# భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాలు జలమయం

**హైదరాబాద్,18(తెలుగు వెలుగు):** నగరంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. మిగతా2లో...

## హైడ్రా చర్యలతో

# అనేక చెరువులకు రక్షణ

ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం

స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది

బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్,జూలై 18(తెలుగు వెలుగు):** హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని, చెరువు లను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు- చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు- స్థానిక మిగతా2లో...

# రాసిపెట్టుకో..మరో పదేళ్లు మాదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు- సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు- ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

# వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మిడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు- పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు- తెలిపారు. కేసీఆర్ రాళ్లు వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శించారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వరంగల్‌లో ఆధునికమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రాజస్థాన్‌కు -ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో పేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్‌ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు.కేంద్రానికి జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందని.. ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశాన్ని బీఆర్ఎస్ తప్పు పట్టడం ఏంటి అంటూ ప్రశ్నించారు. ఒక రాష్ట్రానికి అనుకూలంగా.. మరొక రాష్ట్రానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వరన్నారు. కృష్ణా, గోదావరి జలాలపైన ఇద్దరు ముఖ్యమంత్రులు వేరు వేరు ఎజెండాలతో వచ్చారని చెప్పారు. గోదావరి జలాల వినియోగంపైన రేవంత్ రెడ్డి ఏదైనా కార్యాచరణ రూపొందించారా అని ప్రశ్నించారు. కేంద్రాన్ని, మోదీని విమర్శించడమే పనిగా పెట్టు-కున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలకు న్యాయం చేయాలనేదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. యూరీయా కొరత లేకుండా చూసే బాధ్యత కేంద్రానిదన్నారు. బ్రిటీ-ష్ కాలంలో ఉన్న రిజర్వేషన్లను ముస్లిం రిజర్వేషన్లు ఎట్లా అవుతాయని అడిగారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ ముస్లింల పేరు మీద పది శాతం రిజర్వేషన్ ఇచ్చిందన్నారు. పది శాతం పోతే బీసీలకు దక్కేది 32 శాతం మాత్రమే అని అన్నారు. దీనివల్ల బీసీలకు మేలు జరుగుతుందా.. అన్యాయం జరుగుతుందా ఆలోచించాలన్నారు. మతపరమైన రిజర్వేషన్లు పక్కన పెట్టి బీసీలకే ఇవ్వాలనదే బీజేపీ విధానమని స్పష్టం చేశామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు

# ఒక్క కేసులోనూ ఆధారం చూపడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్‌రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం. నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్‌రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గాసిప్‌ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. దిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారు. దిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్‌తో ఫుట్‌బాల్ ఆడటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. శక్రవారం కెటిఆర్ ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు- చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు. రేవంత్ ప్రెస్‌మీట్‌కు యువత దూరంగా ఉండాలను సూచించారు. రేవంత్ పిరికి సన్నాసాని.. చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. రేవంత్‌రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని... చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని అన్నారు. బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని అన్నారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అటెన్షన్ డైవర్షన్ కోసమే పిచ్చివాగుడు వాగుతున్నదని సీఎంపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

# హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

(మొదటి పేజీ తరువాయి)


ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మ కుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు- వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడుతూ..దూకుడుగా వ్యవహరి ంచడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు-ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆక్రమణలను నివారించడంతో పాటు-.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా అని, ఇదంతా హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి?ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకు ముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

# పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. హరియాణాలోని శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ- ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు- సంబంధిత వర్గాలు తెలిపాయి.ఇక, ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో శికోహ్‌పుర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లుగా పేర్కొంది. నాలుగేళ్ల తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ సంస్థ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈ లావాదేవీలపై మనీలాండరింగ్ ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో 2018లో వాద్రా పేరును ఈడీ ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఆయనతో పాటు- నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ప్రస్తావించింది.

# ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి



**నాగార్జునసాగర్,జూలై 18(తెలుగు వెలుగు):** రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులన్నింటినీ పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రాజెక్టుల ఆధునీకరణ జరగాల్సి ఉందని చెప్పారు. నాగార్జునసాగర్ హైడ్రో పవర్‌ప్లాంట్‌ను భట్టి విక్రమార్క సందర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. హరిత విప్లవం కోసం కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు నిర్మించింది. ప్రపంచదేశాలకు పంట ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగిందని భట్టి విక్రమార్క అన్నారు.

# టిడిపికి అశోక్ గజపతిరాజు రాజీనామా..!



**హైదరాబాద్,జూలై 18(తెలుగు వెలుగు):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఆ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన పూసపాటి అశోక్ గజపతిరాజు శుక్రవారం ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడితో పాటు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు కూడా పంపించారు. ఈ మేరకు తన రాజీనామాను ఆమోదించాలని ఈ లేఖల్లో అశోక్ గజపతిరాజు పార్టీ అధిష్టానాన్ని కోరారు. తాజాగా గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజును కేంద్రం నియమించింది. దీంతో ఆయన త్వరలో బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈ నేపథ్యంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీకి తప్పనిసరిగా రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో అశోక్ తన రాజీనామాను అధికారికంగా సమర్పించారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

మావోలు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పులలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు- చేసుకుంది. మావోయిస్టులు ఉన్నారనే ఇం-టె-లిజెన్స్ సమాచారంతో పోలీసులు అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మావోలు ప్రతిదాడి చేసేందుకు కాల్పు లు జరిపారు. దీంతో ఇరు వర్గాల పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి. ఈ ఘటనలో మృతి చెందిన ఆరుగురు మావోల మృతదేహాలతో పాటు- భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఎకె-47, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, కొన్ని పేలుడు పదార్థాలు ఉన్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు- పోలీసు అధికారులు వెల్లడిం చారు. అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా సమాచారం మేరకు కేంద్ర బలగాలతో కలిసి రాష్ట్ర పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులు జరపగా.. భద్రతా దళాలు ప్రతిస్పం దించాయి. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగు తోందని, ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించారని అధికారులు వెల్లడించారు. మృ తులను గుర్తించాల్సి ఉందని, ఆపరేషన్ ముగి సిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నగరం మొత్తం మేఘావృత్తం అయింది. కాసేపటికే భారీ వాన కురిసింది. దీంతో ప్రధాన రహదారులన్ని జలమయం అయ్యాయి. ఫలితంగా రోడ్లపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. ఉప్పల్‌లో రోడ్డుపైకి భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకూ ట్రాఫిక్ నిలిచిపోయింది. యూసుఫ్‌గూడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మ్యాన్‌హోల్స్ తెరుచుకున్నాయి. కాగా, జిహెచ్ఎంసి పరిధిలో రాత్రి వరకూ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. భాగ్యనగర వాసులంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, మెహదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, బంజారాహిల్స్, తార్నాక, ఓయూ, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హై-టె-క్ సిటీ-, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు. మరోవైపు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడుతున్నారు. లోతట్టు- ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచనలు చేసింది. ఇలా ఉండగా, తెలంగాణలో రెండు రోజులపాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం వరకూ తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు కురవనున్నట్లు- వెల్లడించింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ఆయా జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం,
19 జులై 2025



# శాకంబరీదేవిగా దర్శనమిచ్చిన మహాలక్ష్మి దేవి



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఆషాఢ మాసం సందర్భంగా నియోజకవర్గ కేంద్రం అనపర్తి శాంతిపురంలో గల శ్రీ గణపతి శ్రీ సరస్వతి సహిత శ్రీ మహాలక్ష్మి అమ్మవారు శాకంబరీదేవిగా దర్శనం ఇచ్చారు. శుక్రవారం భక్తులు కాయగూరలు,ఆకుకూరలతో అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించారు.శాకంబరీదేవిని పోషణకు దేవతగా భావిస్తారు.ఆమెను పూజిస్తే పంటలు బాగా పండుతాయని ప్రజలకు ఆహార కొరత ఉండదని భక్తులు ఎంతో విశ్వసిస్తారు. ఇది భక్తులకు ఒక ప్రత్యేకమైన అనుభూతి కూడా కలిగిస్తుంది.కాగా పెద్ద ఎత్తున ఆలయానికి భక్తులు విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# లింగంధన పోషమ్మ గుడి నిర్మాణానికి విరాళం

**- 1,02,116 ఒకలక్ష రెండువేల నుట పదహారు రూపాయల విరాళం అందచేసిన లింగందన మాజీ సర్పంచ్ ఎడమ రామ్ రెడ్డి**



కేశంపేట మండలంలోని లింగంధన గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోశమ్మ గుడి నిర్మాణానికి లింగంధన గ్రామస్థుల కోరిక మేరకు పోషమ్మా గుడి నిర్మాణానికి విరాళంగా 1,02,116 ఒకలక్ష రెండువేల నూట పదహారు రూపాయల విరాళాన్ని లింగంధన గ్రామస్తులకు అందజేసిన లింగంధన మాజీ సర్పంచ్ ఎడమ రాంరెడ్డి కావాలి గుమ్మడయ్య. నాగిళ్ళ చిన్న రామస్వామి. ఎన్. పెద్ద కృష్ణయ్య. ఎన్.జంగయ్య. ఎన్. కృష్ణ. ఎన్. కృష్ణ. ఎన్. సురేందర్.ఎన్. భాస్కర్. ఎన్. బాలస్వామి. ఎన్. ఇస్తరి.ఎన్. బాలయ్య. ఎన్. చంద్రయ్య.ఎన్. బాబు. ఎన్. నరసింహ. ఎన్. నరసింహ. ఎన్. చెన్నయ్య.ఎన్. శ్రీశైలు. పంది శ్రీనివాస్ రెడ్డి. కె. సత్యనారాయణ రెడ్డి. నాగిళ్ళ విష్ణు. నెల్లికంటి అంజయ్య.ఎన్. ఇస్తారి పాల్గొన్నారు..

# ఏర్గట్ల కేజీబీవీలో ఘనంగా బోనాల వేడుకలు



**( ఏర్గట్ల మండల ),** ఏ ర్గట్ల మండలకేంద్రం ఏర్గట్ల లోని కే జీ బీ వీ పాఠశాల లో సి ఆర్టీ లు, బాలికలు, నాన్ టీచింగ్ స్టాఫ్ కలిసి బోనాల వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ వో సుంకరి సంధ్యా మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే పాఠశాల లో ఉత్సాహంగా బోనాలను తయారుచేసి,రకరకాల ప్రసాదాలను అమ్మవారికి నైవేద్యం సమర్పించిట్లు తెలిపారు. తెలంగాణలో ఆడ బిడ్డలు, ప్రజలు జరుపుకునే ముఖ్యమైన బోనాల పండుగ గురించి బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల బాలికలు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# కోట మైసమ్మ దేవాలయంలో ఘనంగా బోనాలు



షాద్ నగర్ పట్టణంలోని రైతు కాలనీలో గల చారిత్రాత్మక దేవాలయం కోట మైసమ్మ ఆలయంలో ఆషాఢ మాస బోనాలు ఘనంగా జరుగుతున్నాయి. పట్టణ ప్రజలు అన్ని కాలనీల నుండి పెద్ద ఎత్తున ఆలయానికి తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కోట మైసమ్మ ఆల సేవా సమితి ఆధ్వర్యంలో బోనాల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తమ మొక్కలు తీర్చుకునేందుకు తరలివచ్చారు. పోతురాజుల విన్యాసాలు, అమ్మవారికి తొట్టెల ప్రదర్శనలతో భక్తులు ముక్కులు తీసుకోవడానికి ఆలయానికి భారీ ఎత్తున తరలివచ్చారు. రైతు కాలనీ సంక్షేమ సంఘం ఆలయ సేవా సమితి సభ్యులు భక్తులకు సకల సదుపాయాలు కల్పించారు.

# ఒత్తిళ్లు,బెదిరింపులకు లొంగకుండా నిబద్ధతతో పనిచేస్తున్న బుజ్జి : మాజీ ఎమ్మెల్యే సత్తి



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, ఎవరు బెదిరింపులకు గురి చేసిన పార్టీ కోసం వైసిపి స్థాపించినప్పటి నుండి నిబద్ధతతో పనిచేస్తున్న నిజమైన నాయకుడు పోతుల ప్రసాద్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే, అనపర్తి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండల వైయస్సార్సీపి కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి) జన్మదినోత్సవం సందర్భంగా గురువారం రాత్రి పార్టీ కార్యకర్తలు, అభిమానులు కోలాహలం మధ్య కేక్ కట్ చేయగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సత్కరించారు. బిక్కవోలు మండల ప్రజల విశ్వాసం ఎప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపునే ఉంటుందని మీరు చూపిస్తున్న ఆదరణ బట్టి స్పష్టమౌతుందని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చింతా గోపికి "బెస్ట్ ఫియోలోసిపికల్" అవార్డు



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**కోడి రామకృష్ణ ఫిలిమ్ అవార్డ్స్ -2025 లో భాగంగా"క"చిత్ర నిర్మాత చింతా గోపాలకృష్ణారెడ్డిని "ఫియోలోసిపికల్ అవార్డు ఫిలిం ప్రొడ్యూసర్ అవార్డ్ తో సత్కరించనున్నారు.అనపర్తికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, "క"చిత్ర నిర్మాత, "కోస్తాంధ్ర రెడ్డి" సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు చింతా గోపాలకృష్ణారెడ్డిని ఈనెల 23 న హైదరాబాద్ ప్రసాద్ లాబ్స్ లో కోడి రామకృష్ణ ఫియోలోసిపికల్ అవార్డు తో సత్కరించనున్న సందర్భంగా కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాధ్ రెడ్డి,పి ఆర్వో డాక్టర్ విజయ ఆదిత్య రెడ్డి, కోస్తాంధ్ర రెడ్డి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సత్తి వీర్రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తూ.గో.జిల్లా ప్రతినిధి, తెలుగు - వెలుగు జిల్లా బ్యూరో సత్తి వెంకటరెడ్డి,ఇంకా కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం, వివిధ గ్రామాల కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# వరంగల్ ఎన్ఐటిలో సీటు సాధించిన జిబిఆర్ విద్యార్థి సునీల్ బాబు



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి గొలుగూరి బాపిరాజు జూనియర్ కళాశాలకు చెందిన ఎం సునీల్ బాబు 208 వ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ పిఆర్ఎల్ స్వామి తెలిపారు. శుక్రవారం స్వామి మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ 2025 పరీక్షల్లో సునీల్ బాబు 208 వ ర్యాంక్ సాధించాడని సుప్రసిద్ధ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐటి) వరంగల్ కెమికల్ ఇంజనీరింగ్ లో సీట్ లభించినట్లు చెప్పారు. కొన్ని లక్షల మంది విద్యార్థుల్లో గ్రామీణ ప్రాంతానికి చెందిన సునీల్ బాబుకు అత్యుత్తమ ర్యాంకు రావడం అభినందనీయమని ప్రిన్సిపల్ స్వామి అన్నారు. విద్యార్థికి ర్యాంకు రావడానికి సహకరించిన అధ్యాపక బృందాన్ని పలువురు అభినందించారు.ఎన్ఐటి లో సీటు సాధించిన సునీల్ బాబును కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు), డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ పెద అబ్బాయి రెడ్డి, కళాశాల డైరెక్టర్ బి రత్నారెడ్డి, డివిఆర్ఏ పాపిరెడ్డి, కె హరినాధ రెడ్డి, ఇంటర్మీడియట్ అకాడమిక్ అడ్వైజర్ గొలుగూరి జగన్నాథరెడ్డి అభినందించారు.

# షాక్ కోడుతున్న విద్యుత్ ఇనుప విద్యుత్ స్థంభం..

- **భయాందోళనలో సోలిపూర్ గ్రామ ప్రజలు..**
- **స్పందించని లైన్ మెన్..**

షాద్ నగర్ పురపాలిక పరిధిలో సోలిపూర్ గ్రామంలో కోట మైసమ్మ ఆలయ సమీపంలో ఉన్న ఇనుప విద్యుత్ స్థంబానికి రాత్రి కురిసిన వర్షానికి షాక్ రావడం తో ప్రజలు భయపడుతున్నారు.. స్థంబానికి షాక్ రావడంతో వణికిపోతున్నారు. చిన్న వర్షం పడినా సరే విద్యుత్ స్తంభాలు షాక్ కొడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో అటుగా వెళ్లే స్థానికులు, గ్రామీణ ప్రాంత వాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఇనుప స్తంబాలే ఇప్పటికీ ఉండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో చుట్టుపక్కల ఉండే ప్రజలు ఏ సమయంలో.. ప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతూ ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి షాక్ కొడుతున్న ఇనుప విద్యుత్ స్తంభాలను పరిశీలించాలని మరమ్మతులు చేయాలని సోలిపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు. అదే విధంగా ఇనుప విద్యుత్ స్తంభాల స్థానంలో సిమెంట్వి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు...




# రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ అమ్మవారి బోనాల పండుగ



గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మఅమ్మవారి బోనాల పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి సిబ్బంది సడిహాయ సహకారంతో నేతాజీ నగర్ కాలనీ పరిశుభ్రం చేయించిన అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. బోనాల పండుగ ఆదివారము తేదీ 20 జూలై 20 25 నాడు ఘనంగా జరుప తలపెట్టి బోనాల పండుగ జాతర చేయుటకు ఆలయ కమిటీ ద్వారా నిశ్చయించడం జరిగింది. అందరూ కలిసిమెలిసి ఆనందంగా అమ్మవారి బోనాల పండుగ జాతరను జరుపు విన్నవిస్తూ కాలనీవాసులకు ప్రతి ఒక్కరికి మహిళలు యువత పెద్దలు బాలబాలికలు అందరు కూడా పాల్గొని పండుగ ఉత్సాహంలో పాల్గొనాలని బేరి రామచంద్ర యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు అందరూ కలిసి ఆహ్వానం పలకడం జరిగింది తప్పకుండా అందరూ హాజరై అమ్మవారి బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరిపించుటలో మీ సహాయ సహకారాలు అందించాలని పిలుపునివ్వడం జరిగింది.

# ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో ఆధ్వర్యంలో వర్క్ షాప్





**తెలుగు - తెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజు ప్రతి ఇంటికి వెళ్లి తడి చెత్త సేకరించాలని, వారానికోసారి పొడిచెత్త సేకరించాలని సిబ్బందికి పెదపూడి ఎంపీడీవో కె నరేంద్ర రెడ్డి సూచించారు. శుక్రవారం ఎంపీడీవో కె నరేంద్ర రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో రామేశ్వరం, అచ్యుతాపురం, దోమాడ, కరకుదురు కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది, అంగన్వాడి వర్కర్స్, డ్వాక్రా గ్రూప్ మహిళలకు వర్క్ షాప్ నిర్వహించారు. సచివాలయ సిబ్బందికి డ్యూటీలు వేస్తూ ప్రతిరోజు ఉదయాన్నే ఒక్కొక్క ప్లానింగ్ సెక్టార్కు ఒక్కొక్క సచివాలయం ఇన్చార్జిగా వ్యవహరించే విధంగా కార్యక్రమం రూపొందించి విజయవంతం చేయాలని ఎంపీడీవో చెప్పారు. పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరినూనె, డెటాల్ సబ్బు, హ్యాండ్ గ్లౌజ్ వంటి సౌకర్యాలు కార్యదర్శులు కల్పించాలని డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మన్యం శ్రీనివాసరావు, తరుణ్, పిఎస్ భోగరాజు, పి ఎస్ లక్ష్మి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# పారిశ్రామిక పార్కు కొరకు ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామసభ





**సదాశివపేట్ జులై 18 తెలుగు వెలుగు ప్రతినిధి:** మండలం ఆరూర్ గ్రామంలో టీజీఐ ఐ సీ శాఖ ఆధ్వర్యాంలో ఏర్పాటు చేయబోయే పారిశ్రామిక పార్కు కొరకు సర్వే. నెం. 224, 263 మరియు 268 లలో విస్తీర్ణం 193.14 ఎకరాలకు ప్రాథమిక ప్రకటన జూన్ 18, 2025 రోజున జారీ అయినది. ఇట్టి సందర్భంగా భూసీకరణ చట్టం %-% 2013 లోని సెక్షన్ 11(2) ప్రకారం ఆరూర్ గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామసభకు భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిసిజనల్ అధికారి, సంగారెడ్డిఅధ్యక్షతవహించారు. ఇట్టి కార్యక్రమంలో టిజీఐ ఐసీ జోనల్ అధికారి, తహశీల్దార్, సదాశివపేట్ మరియు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆరూర్ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది. ఇట్టి సభలో గ్రామ ప్రజాప్రతినిధులు మరియు రైతులు తమ అభిప్రాయాలను తెల్పడం జరిగింది. రైతులకు సంతృప్తికరంగా సమ్మతమైన నష్ట పరిహారం చెల్లించాలని కాలుష్యరహిత పరిశ్రమలను మాత్రమే ఏర్పాటు చేయాలని గ్రామ అవసరాలకు అదనంగా దేవాలయాలు, పాఠశాల, స్మశాన వాటిక, ఇతర అవసరాలకు కొంత భూమి కేటాయించాలని కోరడం జరిగింది. సాగులో ఉన్న భూములను మినాహాయించాలని విన్నపించారు. పై విషయాలపై పి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ మాట్లాడుతూ గ్రీన్ జోన్, ఆరెంజ్ జోన్ లో వచ్చే పరిశ్రమల ఏర్పాటు చేస్తామని, తయారీ ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమల ఏర్పాటు చేస్తామని, యువతకు వారి సమర్థాన్ని బట్టి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఇట్టి విషయాలపై భూసేకరణ అధికారి మరియు ఆర్డిఓ సంగారెడ్డి వివరణ ఇచ్చారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం విషయంలో వారికి న్యాయమైన పరిహారం దక్కడానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామ అవసరాలకొరకు భూమి కేటాయించడం గురించి పరిశీలిస్తామని తెలిపారు. అదేవిధంగా కాలుష్య రహిత పరిశ్రమలు మాత్రమే ఏర్పాటు చేస్తామని అట్టి పరిశ్రమలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆర్డిఓ, సంగారెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమ్మతి మేరకే భూసేకరణ జరుగుతుందని, ఎటువంటి మధ్యవర్తులకు అవకాశం ఇవ్వద్దని గ్రామ అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని, ఏ సందేహాలున్న రెవిన్యూ, పి జి ఐ ఐ సి అధికారులను సంప్రదించవచ్చని వివరించారు.

# శాంతిభద్రతలకు వివాదం కలిగిస్తే ఉక్కు పాదం మోపండి

- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- చిలకమర్రి రవీందర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి..
- రవీందర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీసిన మాజీ ఎమ్మెల్యే





షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ చిలకమర్రి రవీందర్ రెడ్డి పై నిన్న జరిగిన హత్యాయత్నం సంఘటనపై మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. శుక్రవారం హైదరాబాద్ హస్తినపురంలోని గాయత్రి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవీందర్ రెడ్డిని పరామర్శించారు. రవీందర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను ఆరా తీశారు. సమాజంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాంతి పద్ధతులకు ఎలాంటి వివాహము లేకుండా పోలీసులు ఉక్కు పాదం మోపాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతానికి ప్రాణహాని తప్పిందని మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చిన్నచిన్న తగాదాలకు మనస్పర్ధలు ఏర్పడి తారాస్థాయిలో విభాగాలు సృష్టించుకుని ఒక వ్యక్తి ప్రాణాలు తీసేటంత తప్పు చేయకూడదని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి హితవు పలికారు. జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని ఇలాంటివి పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతాప్ రెడ్డి కోరారు. రవీందర్ రెడ్డికి అతని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఇందులో ఇలాంటి సందేహం అవసరం లేదని మెరుగైన వైద్యం కూడా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మధురాపురం మాజీ సర్పంచ్ శివారెడ్డి, వెంకటేష్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు

# మా తడాఖా చూపించామంటారా..

- ఫరూక్ నగర్ మాజీ ఎంపీపీ ఇద్రిస్
- దాడులు దౌర్జన్యాలు సరికావన్న మాజీ ఎంపీపీ



వాస్తవాలు రాసే విలేకరులపై దాడులు దౌర్జన్యాలు సరిగావని సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా కేపీ వాహనాన్ని రసం చేసిన ఘటనలో పోలీసులు సద్వాల చర్యలు తీసుకోకపోతే తమ తడాఖా ఏమిటో త్వరలోనే చూపిస్తామని ఆ తర్వాత మా బాధ్యత ఉండదని ఫరూక్ నగర్ మాజీ ఎంపీపీ ఇద్రిస్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన జర్నలిస్ట్ కేపీని కలుసుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కేపీని శాలువ పూలమాలలతో సత్కరించి సమాజ మంచి గురించి మరిన్ని కఠినమైన వార్తలు రాయాలని అందరి ముసుగు తీయించాలని అసాంఘిక శక్తుల ఆటలు కట్టించాలని దానికి తమ వంతు అండ ఉంటుందని పేర్కొన్నారు. సంఘటన జరిగి ఐదు రోజులు గడిచినప్పటికీ ఇంకా నిందితులు దొరకకపోవడం విచారకరమని కేపీకి మద్దతుగా త్వరలోనే భారీ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు ఆయన ప్రకటించారు. ఎవరో బెదిరిస్తే దాడులు చేస్తామంటే తమ చేతులు కట్టుకుని కూర్చోలేమని త్వరలోనే అన్ని వర్గాలతో కలిసి సమాలోచనలు జరిపి పెద్ద ఎత్తున కార్యక్రమం తీసుకుపోతున్నామని హెచ్చరించారు.

# నంగి దేవేందర్ రెడ్డిపై బీఆర్ఎస్ కార్యకర్తల దాడి అమానుషం

- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి
- నంగి దేవేందర్ రెడ్డిని ఆసుపత్రిలో పరామర్శించిన కాంగ్రెస్ బృందం



కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కార్యదర్శి నంగి దేవేందర్ రెడ్డిపై బీఆర్ఎస్ కార్యకర్తల దాడి అత్యంత అమానుషమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కార్యదర్శి నంగి దేవేందర్ రెడ్డిపై బీఆర్ఎస్ కార్యకర్తల దాడి జరిపిన సంఘటనపై ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని ఆసుపత్రిలో ఉన్న దేవేందర్ రెడ్డిను ఏపీ మిథున్ రెడ్డి తదితర బృందం పరామర్శించారు. దాడికి గల కారణాలను ఆయన నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని చట్టాలను ఖూనీ చేస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తల తీరుపై ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ కార్యకర్తలు దేవేందర్ ను అక్కడే చితక బాదారనీ ఇది గమనించిన ప్రశాంత్ రెడ్డి ప్రోత్భలముతోనే కార్యకర్తలు దేవేందర్ రెడ్డిని వెంట పడి కొట్టారు. బీఆర్ఎస్ కార్యకర్తల దాడిలో నంగి దేవేందర్ రెడ్డి చొక్కా చిరిగిపోయిందనీ పోలీసులు ఆయనకు రక్షణగా ఉండి పోలీస్ వాహనంలో ఎక్కించి అక్కడి నుంచి తరలించారనీ పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు వివాదం కల్పించాలన్న టిఆర్ఎస్ కుట్రలను కాంగ్రెస్ భవనం చేస్తుందని హెచ్చరించారు. దేవేందర్ రెడ్డికి అండగా నిలబడతామని పేర్కొన్నారు

# మీడియాకే భద్రత కరువైతే సామాన్యుల పరిస్థితి..

- కాంగ్రెస్ మైనార్టీ లీడర్ జమృత్ ఖాన్
- సీఏస్కే అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి





షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా కేపీ వాహన ధ్వంసం ఘటనపై స్థానిక కాంగ్రెస్ పార్టీ మైనార్టీ లీడర్ జమ్రుద్ ఖాన్, సీఎస్కే అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా నాయకురాలు రమాదేవి తదితరులు స్పందించారు. జర్నలిస్ట్ కేపీని కలుసుకొని వారు సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియాకు భద్రత లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ సందర్భంగా మీడియాకు తమండగ నిలబడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్కే అసోసియేషన్ సభ్యులు శివరం సుధాకర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి రంజిత్ మహమ్మద్ రాజా తదితరులు ఉన్నారు.

# మీడియా అసాంఘిక శక్తుల ఆటలు కట్టించాలి

- షాద్ నగర్ బిజెపి లీడర్స్ అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
- దాడి ఘటనను ఖండించిన కక్కునూరు వెంకటేష్ గుప్తా తదితరులు



షాద్ నగర్ లో కొందరు అసాంఘిక శక్తులు ఆడుతున్న ఆటలను మీడియా కట్టించాలని అదరకుండా బెదరకుండా నిర్భయంగా వార్తలు రాయాలని భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిగా అండగా ఉంటుందని ఎవరి భయం అవసరం లేదని షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కక్కునూరు వెంకటేష్ గుప్తా, శ్యాంసుందర్ రెడ్డి, మోహన్ సింగ్ తదితరులు సూచించారు. ఈ సందర్భంగా దాడి ఘటన గురించి తెలుసుకున్నా అనంతరం వారు మాట్లాడారు. సమాజానికి అక్షరాల ద్వారా సేవ చేస్తున్న సందర్భంగా ఇలాంటి ఆటుపోట్లు సహజమేనని ధైర్యంగా ముందుకు వెళ్లాలని ఎంతో నిర్భయంగా నిజాయితీగా పనిచేస్తున్న మీడియాను బిజెపి ఎల్లవేళలా గౌరవిస్తుందని వారు పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతలు రోజు రోజుకు సన్నగిల్లుతున్నాయని ప్రభుత్వాలు అధికారులు వీటి పట్ల దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మీడియా ఘటనపై వాస్తవాలు తేల్చాలని లేకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. దాడి చేసిన దుండగులను పోలీసులు పట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# 23న వామపక్ష విద్యార్థి సంఘాల అధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్

- రంగారెడ్డి జిల్లా చందానగర్‌లో బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్ను ఆవిష్కరిస్తున్న విద్యార్థి సంఘాల నేతలు




రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్, జూనియర్ కాలేజీలలో నెలకొన్న సమస్యలతో పాటు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు చేసే ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న విద్యాసంస్థల బందు పిలుపు నిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు ప్రకటిం చారు. ఆ బంద్కు సంబంధించిన వాల్ పోస్టర్ను విడుదల శుక్రవారం శేరిలింగంపల్లి చందానగర్ లో జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉప అధ్యక్షుడు క్రాంతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్ చౌహాన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రణయ్ శంకర్ ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మురళి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజ మాన్యాలు విద్యార్థు లను నానా ఇబ్బందులకు గురి చేస్తు న్నారని ఆరోపించారు. బకాయి ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్లు, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలో మౌలిక సదుపాయాలను కల్పించి, ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల అధ్యక్ష కార్యదర్శి నితీష్ ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా సర్పంచ్ వారా కుమారి జన్మదినోత్సవం




**తెలుగు - వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** నియోజకవర్గ కేంద్రం "అనపర్తి" గ్రామ సర్పంచ్ వారా కుమారి జన్మదిన వేడుక వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పార్టీ నేతలు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల మధ్య వారా కుమారి కేక్ కట్ చేయగా మాజీ ఎమ్మెల్యే సత్తి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ కుమారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో పార్టీ అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పార్టీ అనపర్తి పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళి మోహన్ బాలకృష్ణారెడ్డి(మురళి), పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి కర్రి దాసు, ఎంపిటిసిలు కొండేటి భీమేష్, ఏడుకొండలు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు మల్లిడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆసక్తి రేపుతున్న అనపర్తి బొత్స పర్యటన





**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** డా.బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేటలో బాబు ఝూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని అనపర్తి మీదుగా వెళ్తున్న బొత్స సత్యనారాయణ, కోనసీమ జిల్లా పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గి రెడ్డిని తూ.గో.జిల్లా అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, మాజీమంత్రి, శాసనమండలి సభ్యులు బొత్స సత్యనారాయణ, చిర్ల జగ్గి రెడ్డిని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి కలిసి కొద్ది సేపు ముచ్చటించారు. అయితే బొత్స సత్యనారాయణను కలిసిన వారిలో ఇటీవల వైసిపిని వీడి కూటమిలో చేరిన ఒక వ్యక్తి, మరో టిడిపి నేత ఉండటంతో కొంత ఆసక్తి, రాజకీయ ఉత్కంఠ రేపుతుంది. దీనిపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతుంది.

# వెంకటేశ్వర నగర్ 35 బ్లాక్‌లో కూలిన చెట్టు...

- సకాలంలో స్పందించిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్‌లోని వెంకటేశ్వర నగర్ 35వ బ్లాక్‌లో భారీ వర్షం కారణంగా ఓ ఇంటిపై చెట్టు కూలింది. స్థానికుల ద్వారా విషయాన్ని తెలుసుకొని జిహెచ్ఎంసీ యు.బి.డి. టీం ద్వారా చెట్టును తొలగించి ఇంటివారికి, స్థానికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆంజనేయులు ,ఎర్ర లక్ష్మయ్య, మాధవి రెడ్డిలు పాల్గొన్నారు.

# మునిపల్లి విశ్వనాథం పట్టణ పద్మశాలి సేవాసమాజంపై చేసిన అసత్య ప్రచారాన్ని ఖండించిన పట్టణ పద్మశాలి సేవాసంఘం సభ్యులు

**సదాశివపేట జులై 18 తెలుగు వెలుగు ప్రతినిధి** పట్టణం, చేనేతసహకార సంఘభవనము నందు పట్టణపద్మశాలి సేవాసమాజము అధ్యక్షులు మేకల జనార్ధన్ అధ్యక్షతను వహించగా ప్రధాన కార్యదర్శి యెన్నం మల్లేశం ఆధ్వర్యంలో పత్రికా సమావేశము నిర్వహించారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే తేది :16-07-2025 బుధవారము రోజున మునిపల్లి విశ్వనాథం పోలీస్ స్టేషన్లో ఇచ్చినటువంటి దరఖాస్తుకు గాను పత్రికా ముఖంగా ఇస్తున్నటువంటి వివరణ ఇది. ఇక్కడ అతను చెప్పిన నాలుగు గల్లీల పూర్వ పెద్దమనుషులు, పట్టణ పద్మశాలి యువజన సంఘం Reg. No%.131/1982 సదాశివపేట డాక్యుమెంట్ ద్వారా స్థలమును కొని, ఇట్టి స్థలమును పద్మశాలి కమ్యూనిటీ భవనము కట్టుటకొరకు వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. దానిని దృష్టిలో ఉంచుకొని మన స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పద్మశాలి కమ్యూనిటీ భవనము నిర్మించుట కొరకు చొరవ తీసుకొని ఇట్టి స్థలము నందు కూర్చోవడానికి ఒక హాలును నిర్మించినారు. ఈ భవన నిర్మాణం ఇంకా పూర్తికావల్సి ఉంది. దానిని పూర్తి చేయడానికి ప్రభుత్వం నుండి నిధులసేకరణకు ప్రయత్నాలుజరుగుతున్నాయిఇందుకుఇతరగల్లీలకులపెద్దలు కూడా ఏకీభవించారు.ఒక్క మునిపల్లి విశ్వనాథం లోపలికోటకు



చెందిన కొంతమంది వారి అనుచరులు తప్ప మిగిలిన మూడు దైవాల కులపెద్దలు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, గోపాల్ కి సపోర్టుగా ఉండి ఆ భవన నిర్మాణాన్ని పూర్తి చేయించుకోవాలని కృషి చేస్తున్నారు. ఇట్టి మంచి కార్యక్రమానికి రాజకీయ స్వలాభపేక్షతో, ఈర్షాభావంతో దీనిని రాజకీయ కుట్ర చేయాలని వారు ప్రయతిన్నిస్తున్నారు. మునిపల్లి విశ్వనాథం ఇప్పటికైనా మీరు చేసే తప్పుడు ప్రచారాన్ని మానుకొని మాతో ఏకీభవించి భవన నిర్మాణం పూర్తి అయ్యేలా నాలుగు కుల దైవాల పెద్ద మనుషులు సూచించిన విధంగా పట్టణ పద్మశాలి సేవాసంఘం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించడం జరిగింది. ఈ భవనం అన్ని గల్లీల పద్మశాలీయులకు సంబంధించినది. ఇట్టి భవనము పూర్తి అయ్యాక అన్ని గల్లీల పద్మశాలీయులు ఉపయోగించుకోవచ్చని తెలియజేయుచున్నాము. ఇట్టి స్థలము గొల్లకేరిలో ఉండడం వలన భవన నిర్మాణ పనులను మరియు దాని సంరక్షణ కొరకు గొల్లకేరి పద్మశాలీయులు ముందుడుటకు గాను అన్ని గల్లీల కులపెద్దలు తీర్మానించారు. చింతా గోపాల్, మధునాల నర్సింలు, చింతా ఆనంద్ లు మునిపల్లి విశ్వనాథంపై దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఇది అసత్య ప్రచారము, అవాస్తవమని, అతను పద్మశాలీలను తప్పుతోవపట్టిస్తూ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, గోపాల్ ని బదలాం చేయుటకు ప్రయత్నిస్తున్నాడని మిగిలిన మూడు కుల దైవముల కుల పెద్దలు పత్రికాముఖంగా తెలియజేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణపద్మశాలి సేవాసంఘం అధ్యక్షులు మేకల జనార్ధన్, గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వానాథం, ప్రధాన కార్యదర్శి యెన్నం మల్లేశం, ఉపాధక్షులు మధునాల నర్సింలు, చిల్వెరి వెంకటేశం, వెంకటాపురం నగేష్, గుజ్జరి ఆంజనేయులు, కొంగరి ప్రభు, చిల్వేరిరవి, అడ్డగట్ల మనోహర్, శంకర్, గాజుల శ్రీనివాస్, సోమ శంకర్ మరియు పద్మశాలి మూడు గల్లీల కులసంఘం పెద్దలు పాల్గొన్నారు.

---

# షాద్‌నగర్‌లో కుండపోత వర్షం

**● ఇంటిలోకి మోకాళ్ళ లోతు నీరు.. ● చేతులతో నీటిని తోసివేస్తూ రాత్రంతా కుటుంబం జాగరణ ● తక్షణమే ఘటన స్థలానికి మాజీ కౌన్సిలర్లు యుగంధర్, పావని నర్సింలు చేరుకొని సురక్షిత ప్రాంతాలకు తరలింపు**





గత రాత్రి షాద్‌నగర్ పట్టణాన్ని ధారాదారంగా కురిసిన వర్షం అతలాకుతలం చేసింది. మంగళవారం రాత్రి ఏడు తెరపుల వర్షం కారణంగా నగరంలోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ముఖ్యంగా భాగ్యనగర్ కాలనీలో నివసిస్తున్న భూషణ్ నరేష్ గారి ఇంటిలోకి భారీగా వర్షపు నీరు చేరింది. వెంటాడిన వర్షపు నీరు వంటగది, దేవుని గది, బెడ్‌రూమ్‌ల వరకు మోకాళ్ళెత్తు నీటితో నిండి పోయింది. దాంతో కుటుంబ సభ్యులు రాత్రంతా నిద్ర లేకుండా చేతితో నీటిని బయటికి తోసుకుంటూ గడిపారు.ఇంటి చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ వలన నీరు బయటకు వెళ్లలేకపోయింది. పైగా గేట్‌కి ప్లాస్టిక్ షీట్లతో కవర్ ఉండటంతో ఇంటి పరిసరాలు చెరువు లాగా మారిపోయాయి. నీటి ఒత్తిడి తట్టుకోలేక చివరికి గేట్ మరియు వెనకవైపు కాంపౌండ్ వాల్ కూలిపోయి నీరు బయటకు వెళ్ళిపోయింది. అప్పటికే ఇంటిలోకి చాలా వరకు నీరు చేరిపోయింది. విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్లు యుగంధర్ గారు మరియు పావని నర్సింలు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించారు. భూషణ్ నరేష్ కుటుంబాన్ని తాత్కాలికంగా మరొక సురక్షిత ఇంటికి తరలించే ఏర్పాట్లు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మునిసిపాలిటీ తక్షణ చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు, ఆస్తుల పరిరక్షణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# షాద్‌నగర్ శ్రీనగర్ కాలనిలో ఘనంగా మైసమ్మ బోనాల పండుగ



షాద్‌నగర్ శ్రీనగర్ కాలనీలో మైసమ్మ బోనాల పండుగను పురస్కరించుకొని, మాజీ కౌన్సిలర్ ప్రేమలత యుగంధర్ గారి ఆధ్వర్యంలో ఎంతో భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. కాలనీలోని మహిళలు సంప్రదాయ దుస్తుల్లో తలపై బోనాలను ఎత్తుకొని, వాటిని వేపకొమ్మలతో అలంకరించి, పల్లకీ శోభను తలపించేలా ఊరేగింపుగా బయలుదేరారు. ఊరేగింపులో ముందుగా అలంకరించిన తొట్టెలు చేతబట్టిన మహిళలు నడుచుకుంటూ ముందుకు సాగగా, వెనుక వున్న మహిళలు డప్పుల చప్పుళ్ల మధ్య బోనాలతో నడుస్తూ భక్తిస్థాయిలో అమ్మవారిని ఆరాధించారు. ఇంటింటి మహిళలు బయటకు వచ్చి, బోనం తీసుకెళ్తున్న మహిళల కాళ్లకు నీళ్లు పారబోసి, దండం పెట్టుకుంటూ, తమ భక్తిభిమానాన్ని చాటుకున్నారు.ఈ గొప్ప ఉత్సవం చివరగా బంగారు మైసమ్మ ఆలయం వద్ద ముగిసింది. అక్కడ భక్తులు తమ తమ బోనాలను సమర్పిస్తూ –"మమ్ము చల్లగా చూడమ్మా మా ఇంట్లో సంతోషం కురిపించమ్మా" అంటూ అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం సజావుగా, శాంతియుతంగా ముగియడంతో, కాలనీ వాసులంతా ఆనందంతో పాటు ఆధ్యాత్మిక తృప్తిని పొందారు. గ్రామీణ సాంప్రదాయం, మహిళల భక్తి, ఆచార సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ బోనాల పండుగ, కాలనీలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది.

# నేనుసైతం కార్యక్రమానికి శ్రీకారం






**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా నేను సైతం చేయూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలం నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సహకారంతో(2002-2003) విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల స్థాయిని మెరుగుపరచాలని విద్యార్థులకు ఉత్తమ విధ్యావాతావరణం కల్పించాలనే లక్ష్యంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో 2002-2003 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల సహకారంతో పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రిని అందజేయడం సంతోషకరమైన విషయమన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ శ్రమదానం నిర్వహించి పరిసరాల్లో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. వేసవిలో నిర్వహించిన సమ్మర్ క్యాంపుల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహంగా మెమెంటోలు అందించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కీసరి లక్ష్మీ, హెచ్ఎం సరళ, రిటైర్డ్ హెచ్ఎం ప్రభుదాస్, పూర్వ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతలకు సమర్పించే నైవేద్యమే బోనం

**● ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**
**● షాద్ నగర్ లోని 2వ,14వార్డులలో భవాని మాత, మైసమ్మ బోనాలు**
**● పాల్గొన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**





గ్రామదేవతలకు సమర్పించే నైవేద్యమే బోనమని బోనాల సమర్పణ వల్ల గ్రామ దేవతలు శాంతించి అంటువ్యాధులు రాకుండా కాపాడుతారని ప్రజల యొక్క విశ్వాసమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణం లోని 14వ వార్డులో భవాని మాత బోనాలు,2వ వార్డ్ లో మైసమ్మ బోనాల ఊరేగింపు సందర్భంగా అమ్మవారి బోనాల కార్యక్రమానికి హాజరై అమ్మవారి ఆశీర్వదం తీసుకున్నారు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్స్ బచ్చలి నర్సింహా,చెట్ల పావని నర్సిములు,నాయకులు సుజీవన్,PACS డైరెక్టర్ శ్రీనివాస్,దినేష్ సాగర్, కాశన్న సార్, పాండు,సల్ల మహేష్, చెరుకు శివ, నడికుడ సంతోష్,గుడ్డు యాదవ్,సుధీర్, గోపాల్ ,జీజో, చెట్ల జంగయ్య, పిట్టల నరసింహ,కొండం మల్లేష్, మంగ శ్రీశైలం,పిట్టల మల్లేష్,రాజు, కుమార్,నరేష్,ప్రవీణ్ అల్లాడ,గణేష్,చెరుకు మల్లేష్, మంగ శివ,శేఖర్,యాదయ్య, గోపాల్ గౌడ్, బైరాముని మహేష్, అజయ్, నరేందర్ రెడ్డి, ఆర్వి రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## బైపీసీలో రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థినికి లాప్టాప్ బహుకరించిన కేటీఆర్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, చిరునవ్వుతో ఇచ్చే స్ఫూర్తి గిఫ్ట్ ఏ స్మైల్ అని టిఎస్ టిఎస్ మాజీ చైర్మన్ వాటి మీది జగన్మోహన్రావు పేర్కొన్నారు. స్మైల్ ఏ గిఫ్ట్ కార్యక్రమంలో భాగంగా బైపీసీలో రాష్ట్ర రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థినికి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా లాప్టాప్ ను శుక్రవారం అందజేశారు. జగన్మోహన్రావు మాట్లాడుతూ అభిమానించేవారందరూ కార్యక్రమం ద్వారా అన్న ఇచ్చిన్న స్ఫూర్తి అనుసరిస్తార నీ చెప్పారు. ఉత్తమ విద్యార్థులకుభవిష్యత్తులో కూడా సహకారం అందిస్తామని భరోసానిచ్చారు.

## భరత్ నగర్ కాలనీలో బోనాల వేడుకలకు మంత్రిని ఆహ్వానించిన కాంగ్రెస్ శ్రేణులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ కాలనీలో జరిగే బోనాల వేడుకలకు హాజరు కావలసిందిగా మంత్రి వివేక్ వెంకటస్వామిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. భరత్ నగర్ కాలనీ పోచమ్మ తల్లి దేవాలయం బోనాలకు విచ్చేయవలిసిందిగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ళ నాగిరెడ్డి, వెంకటేష్ యాదవ్, బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తారమ్మ బోనాలకు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును ఆహ్వానించిన ఆలయ కమిటీ నిర్వాహకులు...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి శ్రీ శ్రీ చిత్తారమ్మ అమ్మవారి ఆషాడ బోనాల సందర్భంగ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుని ఆలయ కమిటీ నిర్వాహకులు శుక్రవారం ఆహ్వానించారు. ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నాయిని శ్రీనివాసరావు (చిన్న తులసి) మర్యాద అశోక్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కాలనీలో ఆలయ భూమిని అమ్మకానికి పెట్టిన హౌసింగ్ బోర్డ్ అధికారులు...

**- అడ్డుకొని నిరసన తెలియజేసిన కాలనీ వాసులు భక్తులు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ కె.పి.హెచ్.బి కాలనీ మూడవ రోడ్డులో ఉన్నటువంటి వరసిద్ధి వినాయక ఆలయ ప్రాంగణంలోని ఖాళీ స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టాలని ప్రహరీ నిర్మించేందుకు ప్రయత్నించారు. దీంతో స్థానికులు అడ్డుకొని ఆలయ ప్రాంగణం లోపల ఉన్నటువంటి ఖాళీస్థలం ఆలయానికి సంబంధించినదంటు భక్తులు బిఆర్ఎస్ నాయకులు అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. దేవాలయానికి సంబంధించిన స్థలాన్ని ఏ విధంగా ప్రహరీ నిర్వహిస్తారని వాగ్వాదానికి దిగి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ఎట్టి పరిస్థితులలో ఆలయ భూమిని ప్రహరీ నిర్మించి అమ్మకానికి పెట్టాలని చూస్తే ఊరుకోమని మహిళా భక్తులందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే స్థానికంగా ఉన్న ఖాళీ స్థలాలను హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టి అవి సరిపోవడంలేదని ఆలయాల భూములను అమ్మకానికి పెట్టడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు.

# పచ్చదనానికి అనుసంధాన పంటలే మద్దతు”




**సుండుపల్లి జూలై 18:-** టీ. సుండుపల్లి మండలంలోని ప్రకృతి వ్యవసాయ పొలాలను జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి వెంకట మోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - ప్రధాన పంటగా వేరుశనగ తో పాటు కంది, ఆముదం, అలసంద, అనప, జొన్న, గోగాకు వంటి అనుసంధాన పంటల సాగు రైతులకు మంచి ఆదాయం అందించే అవకాశం కల్పిస్తుందన్నారు. ఇలాంటి పంటల మేళవింపు వల్ల భూమి లోతుల్లోకి పోషకాలు చేరి, సేంద్రియ కార్బన్ పెరుగుతుందని వివరించారు. ఇది భూమిని 365 రోజులు పచ్చదనంగా ఉంచే అవకాశాన్ని ఇస్తుంది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ఎన్ పి ఎమ్ షాపుల ద్వారా వేరుశనగ కిట్లు తీసుకొని వస్తాము అని తెలిపారు. తరువాత మండల స్థాయి సిబ్బందితో కలిసి మండల అభివృద్ధి పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీ పీ ఎం వెంకట మోహన్, ఎన్ ఎఫ్ ఏ రమణ నాయక్, మండల ఇంచార్జి వై. రాము, డిజిటల్ రమేష్, యూనిట్ ఇంచార్జిలు రాంమోహన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లెలో సత్యసాయి బాబా రథోత్సవం




**వేంపల్లి జూలై 18:-** పుట్టపర్తి సత్య సాయి సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జన్మదినోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. నవంబర్ 23వ తేది సత్య సాయి బాబా 100వ జయంతి ఉత్సవాల్లో భాగంగా దేశ వ్యాప్తంగా సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వేంపల్లె పట్టణంలో గండి రోడ్డు నుండి షిర్డీసాయి బాబా మందిరం వరకు రథోత్సవం నిర్వహించారు. మహిళలు పట్టణ పురవీధుల్లో హారతులు పట్టారు. సత్యసాయి జెండాలతో రథోత్సవం సాయిబాబా నామస్మరణతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి బాబా సేవా సమితి జిల్లా అధ్యక్షులు శరత్ బాబు, వేంపల్లె కన్వీనర్ సాయినాథ్, సమితి సభ్యులు గోవర్ధన్, శివరంజని, నాగసుధా, రాధాకృష్ణ, శివ కిరణ్, శంకరయ్య, సాయిరాం తదితరులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శాకంబరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన చాముండేశ్వరి అమ్మవారు



**ప్రొద్దుటూరు జూలై 18:-** ఆషాడ మాసం చివరి శుక్రవారం సందర్భంగా స్థానిక వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి వారి దేవస్థాన సముదాయంలోని ఉపాలయంలో వున్న శ్రీ చాముండేశ్వరి అమ్మవారికి విశేషంగా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో శాఖంబరి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి సహస్రనామార్చన, హారతులు నిర్వహించి పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం సాయంత్రం శ్రీ చాముండేశ్వరి అమ్మవారికి భక్తులతో సామూహిక వడి సేవ, తదుపరి శ్రీ చక్రానికి నవావరణ పూజ, హారతులు విశేషంగా నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# సమాచార హక్కు చైతన్య వేదిక నూతన కమిటీ పునరుద్దరణ

- రాష్ట్ర అధ్యక్షులుగా రాయల కొండయ్య
- ఆర్గనైజింగ్ సెక్రెటరీగా జే ఆర్ సాయి వరప్రసాద్



**ఉరవకొండ జులై 18:-** సమాచార చైతన్య వేదిక రాష్ట్ర, జిల్లా, కమిటీని శుక్రవారం పునరుద్దరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా రాయల్ కొండయ్య ను ఎన్నుకొన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ గా జేఆ ర్ సాయి వర ప్రసాద్ ఎంపిక కాగా, జనరల్ సెక్రటరీగా ప్రసాద్ . జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్, జనరల్ సెక్రటరీగా చలపతి, కార్యదర్శిగా సిరిశాల భాస్కర్ ఇతరుల అందర్నీ ఎన్నుకోవడం జరిగింది. చైతన్య వేదిక నాయకులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో పాశుపతాస్త్రమని అభివర్ణించారు. ఏదైనా కార్యాలయ సమాచారం పొందా లనుకుంటే సహ చట్టంలోని సెక్షన్ 61 కింద పొందవచ్చు అన్నారు. పౌర సమాచార అధికారి 30 రోజుల్లో గా సమాచారం దరఖాస్తుదారునకు అందజేయాలి. 30 రోజుల్లో గా సమాచారం అందివ్వ కపోతే పౌర సమాచార అధికారి దరఖాస్తుదారునికి ఉచితంగా సమాచా రం అందజేయాలి. సమాచారం ఇవ్వని అధికారికి వ్యతిరేకంగా మొదటి అప్పీల్ సెక్షన్ 19(1) కింద ఆపై అధికారికి దరఖాస్తు చేసుకోవాలి. నిర్ణీత గడువులోగా అప్పీల్ అధికారి సమాచారం ఇవ్వక పోతే సెక్షన్ 19(2) సమాచార హక్కు చట్టం కింద సమాచార హక్కు చట్టం కమిషనర్ ను ఆశ్ర యించి సమాచారం పొందవచ్చునని చైతన్య వేదిక నాయకులు జే ఆర్ సాయి వరప్రసాద్ తెలిపారు

# తగాదాలకు మూలం ఐకమత్య లోపం

- ఏకిరి సంఘం జిల్లా అధ్యక్షుడు జి భాస్కర్ నాయుడు




**రాయచోటి జులై 18:-** రాష్ట్రంలో ఉన్నటువంటి పాలఏకిరి కులస్తులు ఐకమత్యం లోపించడం వల్లనే తగాదాలకు మూల కారణం అవుతున్నదని మాల ఏకిరి సంఘ సభ్యుడు గురిగింజ కుంట భాస్కర్ నాయుడు తెలిపారు రాయలసీమలో చిత్తూరు అనంతపూర్ కడప కర్నూలు ఈ జిల్లాలలో ఈ కులస్తులు ఎక్కువగా ఉన్నారనీ ఈ కులంలో ఐకమత్యంలేక ఒకరికొకరు తగాదాలు పడుతూ నిత్యము చిన్నచిన్న గొడవలతో బూసిగా చూపి రాజకీయ హత్యలు స్థాయికి తీసుకుపోతున్నారనీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కడప జిల్లా కలిసిన ఇప్పుడు అన్నమయ్య జిల్లాగా ఈ జిల్లాలో చాలామంది నాయకులు అన్ని రాజకీయపార్టీలల్లో ఉన్నారనీ అందరూ ఆలోచించాలి పెద్దలు రాజకీయ నాయకులు కుల సంఘాల నాయకులు విద్యావంతులు మేధావులు అందరూ ఆలోచించి చిన్న చిన్న కక్షలు స్థాయిలో నుంచి మన వారు చంపుకుంటే స్థాయికి ఎగబడుతు న్నారంటే ఈ గొడవలను సద్దుమణిగే విధంగా అన్ని రాజకీయాలకు అతీతంగా రాజకీయ నాయకులు పెద్దలు అన్ని పార్టీలకు సంబంధించిన వారు ముఖ్యంగా విద్యార్థులు విద్యావంతులు ఆలోచించాలి ఏమిటికి మనము ఈ విధంగా నలిగిపోతున్నామని గమనించాల్సిన ఆసన్నం వచ్చిందనీ కుల సంఘాలు అంటే ఎక్కడ కూడా చిన్న స్టేట్మెంట్ కానీ ఈ జిల్లాలో ఎక్కడైనా ఏమైనా జరిగితే కానీ ఆలోచించే నాయకుడే లేకున్నా పోయినాడనీ పేద విద్యార్థికి అన్యాయం జరిగిందంటే ఒక పేద రైతుకు ఒక ఎమ్మార్వో ఆఫీస్ లో అన్యాయం జరిగిందంటే ఎదిరించి మాట్లాడే నాయకుడే కరువయ్యాడనీ విజయవాడ నడిబొడ్డులో కూడా ధర్నాలు చేసే స్థాయికి వారు ఎదిగినారనీ మరి మనము పాలేగాండ్లు అని దొరవారు అని నాయనువారు అని నాయుడు ని ఇన్ని బిరుదులతో చెప్పుకుంనే మనము ఎక్కడన్నా ఒక పేద విద్యార్థికి అన్యాయం జరుగుతే ఏమైనా మాట్లాడగలుగు తున్నామా? ఒక పేద రైతుకు భూ సమస్య జరిగితే మాట్లాడగలుగుతున్నామా? మా మరి మనము ఏంటి స్థాయిలోకి దిగజారి పోతున్నావు విద్యార్థుల ఆలోచించండి విద్యావంతులు ఆలోచించండి మేధావులు కూడా ఆలోచించండి మరి ముఖ్యంగా చెప్పాలంటే రాజకీయ నాయకులు గొప్ప నాయకులు జగన్మోహన్ రెడ్డి అభిమానము మా ప్రాణాలైనా ఇస్తామని ఒక నాయకుడు చెప్తాడు మరి ఇంకొక నాయకుడు ఏం చెప్తాడు చంద్రబాబు నాయుడు అంటే ఆయన కాళ్ళ ముందు మేము బలి చేసుకుంటాము అని ఇంకొక నాయకుడు చెప్తాడు ఇంత ప్రాణాలు ఇచ్చే నాయకులు గొప్ప పాలే పేదవారికి అన్యాయం జరిగితే మాట్లాడలేని నాయకులు మరి మీరందరూ ఆలోచించండి ఈ పొద్దు సచ్చిన వాడు మనవాడు సంపినవాడు మనవాడు వీరిద్దరు ఎవరికోసం చంపుకోవాలి ఎవరికోసం ప్రాధేయపడాలి ఈ రాజకీయ నాయకుల కనుసందుల్లో బలైపోతున్నారు మీ బిడ్డలు భవిష్యత్తును ఆలోచించండి గ్రామాల్లో కక్షలు లేకుండా మానుకోండి అందరూ మనవారే ఈ వంశానికి మామా బామర్ది కూడా రెండే రెండు గుర్తులు ఉన్నాయి ఇర్రి వాడు మరియు కామ వాడు వీరిద్దరూ జీవిత చరిత్రలో మామ బామ్మర్ది ఇటువంటి బంధుత్వంగా ఉన్న మామా బామ్మర్దులు ఈ ఐకమత్యం లేక నలిగిపోతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. అన్నమయ్య జిల్లా పాల ఏకల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గురిగింజకుంట భాస్కర్ నాయుడు మరియు పాల ఏకల సంఘం మండల్ కోఆర్డినేటర్ గురిగింజకుంట వీరాంజులనాయుడు, ఈ కార్యక్రమంలో కుల నాయకులు సి రామప్ప నాయుడు కులస్తులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్లు: గాజుల ఖాదర్ బాషా

**రాయచోటి టౌన్ జులై 18:-** గత ప్రభుత్వంలో పేదవారి నోటి దగ్గర ఉన్న కూడును జగన్మోహన్ రెడ్డి తీసివేశారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు రాయచోటి నందుల అన్నా క్యాంటీన్ ల వద్దకు స్వయానా ఆయన వెళ్లి భోజనం చేస్తున్న వారిని అడుగగా వారి నోటి నుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి మరియు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి కి వారి గుండెల్లో నుండి ఆశీర్వాదాలు ఇచ్చారని మా కడుపు నింపుతున్న చంద్రబాబు నాయుడు రాంప్రసాద్ రెడ్డి చల్లగా నిండు నూరేళ్ల ఉండాలని దీవించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదవారు గ్రామీణ ప్రాంతాల నుండి కూలి పనులు చేసుకునేందుకు పట్టణాలకు వస్తారని వారు ఉదయం ఐదు రూపాయలకు మధ్యాహ్నం ఐదు రూపాయలకు రాత్రి ఐదు రూపాయలకు మొత్తం 15 రూపాయలకే రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ నందు రుచికరమైన భోజనాన్ని తింటున్నారని వారు బయట హోటల్స్ నందు భోజనం చేయాలంటే ఉదయం 50 రూపాయలు మధ్యాహ్నం రూపాయలు రాత్రి నూరు రూపాయలు మొత్తం 250 రూపాయలు ఖర్చు అవుతుందని వారికి కూలి 500 రూపాయలు వస్తే దానిలో భోజనానికి 250రూపాయలు పోయి 250 రూపాయలు మిగులుతుంది అని వారి యొక్క సంసారం సాగాలంటే కష్టంగా ఉండేదని ఇప్పుడు చంద్రబాబు గారి ప్రభుత్వంలో కేవలం 15 రూపాయలు పోయి 485 రూపాయలు తో వారు హాయిగా ఉన్నారని తెలిపారు రాయచోటి నందు 15 రూపాయలు కూడా లేకుండా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తానే సొంతంగా ప్రతిరోజు రెండు అన్నా క్యాంటీన్లలో సుమారుగా ప్రతిరోజు 1500 మందికి ఉచితంగా భోజనం అందిస్తున్నారని తెలిపారు భోజనం చేస్తున్న ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడు గారికి మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి కి అన్నదాతలు చల్లగా ఉండాలని దీవెనలు అందిస్తున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రోఫా మల్లికార్జున అమీర్ భాష హైదర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు








# అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సిఎం ఫోటో ఉండాలి

- జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్
- గండి దేవస్థాన కార్యాలయంలో డీసీఎం ఫోటోను ఏర్పాటుచేసిన రవిశంకర్



**వేంపల్లె జూలై 18:-** ప్రభుత్వనికి సంబంధించిన అన్ని కార్యాలయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోటో కూడా ఉండాలని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. గండిక్షేత్రం లోని కార్యాలయం నందు డిప్యూటీ సీఎం ఫోటో లేకపోవడంతో ఆయన రెండు రోజుల క్రితం గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య, ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ ల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో తో పాటు డిప్యూటీ సీఎం ఫోటో కూడా గోడకు తగిలించాలని వారికి తెలిపారు. అందుకు వారు సానుకూలంగా స్పందించడంతో శుక్రవారం జనసేన నాయకులు దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో గండిక్షేత్రం లోని కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటోతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోను స్వయంగా దాసరి రవిశంకర్ గోడకు తగిలించారు. దీంతో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయం పై స్పందించిన ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య, చైర్మెన్ కావలి కృష్ణ తేజ లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. దాసరి రవిశంకర్ మాట్లాడుతూ.. శ్రావణ మాస ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలు, బుక్ లెట్ లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో లేకపోవడం పట్ల జనసేన సైనికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని మండి పడ్డారు. వెంటనే కరపత్రాలలో, బుక్ లెట్ లలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో ముద్రించాలని దాసరి రవిశంకర్ డిమాండ్ చేశారు. మహబుబ్ బాష ,వెంకట రమణ, లక్ష్మి నారాయణ, రమణయ్య, రామాంజనేయులు, లక్ష్మి నారాయణ రెడ్డిలు పాల్గొన్నారు.

# పిఎన్ఆర్ ఎస్టేట్‌లో గుడికి వదిలిన స్తలం విక్రయించడం తగదు



**ప్రొద్దుటూరు జులై 18:-** పిఎన్ఆర్ ఎస్టేట్ లో గుడికి వదిలిన స్తలం విక్రయించడం తగదంటూ కాలనీ వాసులు, పిఎన్ఆర్ ఎస్టేట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, అమ్మవారి భక్తులు శుక్రవారం పిఎన్ఆర్ ఎస్టేట్స్ ఆవరణంలోని గుడి వద్ద వారు ఈ విషయమై కొత్తపల్లి పంచాయతీ సర్పంచి కొనిరెడ్డి శివచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పిఎన్ఆర్ ఎస్టేట్ నందు 1994లో మాజీ ఎమ్మెల్యే మల్లెల రమణారెడ్డి కుమారుడు మురళీధర్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంతంలో చౌడేశ్వరి అమ్మవారి గుడి ఏర్పాటు చేశారని, అప్పటి నుండి ఈ కాలనీ వాసులతో పాటు ఖాదరాబాద్, లింగాపురం, కొత్తపల్లి గ్రామాల నుండి భక్తులు ఈ అమ్మవారిని కొలుస్తున్నారని, పిఎన్ఆర్ ఎస్టేట్ పేరుతో ఈ కాలనీలో పిఎన్ఆర్ ఎస్టేట్ పేరుతో భూమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కర్నాటి మధుసూదన్ రెడ్డి వెంచర్లు ప్రారంభించిన సమయంలో కూడా గుడి వున్న ప్రాంతంలో దాదాపు 20 సెంట్లు గుడి కి కేటాయించారని వివరించారు. కాగా ప్రస్తుతం వీరు తాము కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఆయన తండ్రి పుత్తా నరసింహ రెడ్డిని సంప్రదించామని చెబుతూ గుడి వెనుక, ప్రక్కన కమర్షియల్ రూములు ఏర్పాటు చేస్తామని తెలిపారన్నారు. ఇందుకు తాము ఒప్పుకోమని, తమ గుడి స్థలంలో వేరే నిర్మాణాలు జరపరాదని స్పష్టం చేశారు. ఈ విషయం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డికి తెలిపామని, రానున్న సోమవారం స్పందన లో కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ విషయమై కొత్తపల్లి సర్పంచి కొనిరెడ్డి శివచంద్రారెడ్డి కూడా అమ్మవారి భక్తులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లాయర్ రామచంద్రారెడ్డి, పిఎన్ఆర్ ఎస్టేట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట సుబ్బారెడ్డి, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

7
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం, 19 జులై 2025



# మంత్రిని కలిసిన మార్కెట్ చైర్మన్



**రాయచోటి టౌన్ జులై 18:-** శుక్రవారం చిన్నమండెం బోరేడ్డి గారిపల్లిలోని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వగ్రామం నందు నూతనంగా రాయచోటి మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి మంత్రివర్యులను కలిసి ధన్యవాదాలు తెలిపారు. అలాగే దుశ్యాలవాతో, గజమాలతో మంత్రి ని ఘనంగా సన్మానించారు. మంత్రి మాట్లాడుతూ పార్టీ లో కష్టపడిన వారికి పదవులు దక్కుతాయని అన్నారు.

# ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన అవగాహన ర్యాలీ



**పులివెందుల అర్బన్ జులై 18:-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన అవగాహన ర్యాలీ నేడు ఉదయం 9.30 గంటలకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టడం గురించి ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమము పూలంగళ్ళు సర్కిల్ నుండి పాత బస్టాండ్ వైయస్సార్ సర్కిల్ వరకు మున్సిపల్ చైర్ పర్సన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడును మున్సిపల్ కమిషనర్ డి రాముడు తెలిపారు .ఈ కార్యక్రమము నందు పుర ప్రముఖులు మరియు పుర ప్రజలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా తెలియజేశారు.

# ప్రజలకు సమస్య లేకుండా చూడాలి



**పత్తికొండ జులై 18:-** పత్తికొండ పట్టణంలోని పలు వీధుల్లో ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని వారికి సమస్యలు రాకుండా చూసుకోవాలని పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యాం కుమార్ గ్రామపంచాయతీ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం పత్తికొండ గ్రామపంచాయతీ పరిధిలోని, 19 వ వార్డు, మడ్డిగేరి వీధి లో ఎమ్మెల్యే సుపరిపాలన లో భాగంగా తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. మడ్డిగేరి వీధి ప్రజలు వర్షపు నీరు రోడ్లపై ప్రవహిస్తూ వీధుల లోకి వస్తున్నాయని ఎమ్మెల్యేకి సమస్య విన్నవించారు. వెంటనే ఎమ్మెల్యే పంచాయతీ అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పత్తికొండ డిప్యూటీ ఎంపీడీవో ,మరియు ఇన్చార్జి ఈ ఓ నర్సింహులు మడ్డిగేరి వీధిలో పర్యటించి పరిశీలించారు. అక్కడ ఉన్నటువంటి మురుగు కాలువలలో పూడికను అడుగుభాగం వరకు తొలగించి నీరు కాలువలలో పోయే విధంగా చేయలని సిబ్బందికి ఆదేశించేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది మురుగు కాలువలో పూడిక అడుగు భాగము వరకు తొలగించారు.

# హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై నకబందీ



**యాదాద్రి జులై 18:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామ పరిధిలోని హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నకబందీ నిర్వహించారు.

# స్మార్ట్ మీటర్లు పేద ప్రజల మెడలకు ఉరి తాళ్లు

● సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎ. రామాంజులు



**రాయచోటి జులై 18:-** ప్రభుత్వం బలవంతంగా ప్రజల ఇండ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్స్ బిగిస్తోందని , అవి స్మార్ట్ మీటర్లు కాదని పేదల మెడలకు ఉరి కాళ్లు అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎ. రామాంజులు విమర్శించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ప్రచురించిన స్మార్ట్ మీటర్ల ను వ్యతిరేకించే QR స్కాన్ కోడ్ పత్రాలను ప్రజల తో కలసి ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఎం కార్యకర్తలు బోస్ నగర్ సందీప్ నగర్ దూదేకుల పల్లి ప్రాంతాలలో ప్రతి ఇంటికి తిరిగి విద్యుత్ స్మార్ట్ మీటర్ల వలన పేదల మీద ప్రభుత్వం నడ్డి విరిచే భారాలు, నష్టాలను ప్రజనీకానికి వివరించారు. ప్రతిపక్షనేతగా నారా లోకేష్ స్మార్ట్ మీటర్లను పగల కొట్టండ ని చెప్పి అధికారం లోకి వచ్చాక వైసీపీ కి మిన్నగా వేగంగా స్మార్ట్ మీటర్ల ద్వారా కార్పొరేట్లకు పేదల యొక్క శ్రమను దోచి పెడుతున్నడానికి అత్యుత్సాహం కనబరుస్తాడని పేర్కొన్నారు. ప్రజల మీద విద్యుత్ భారాలు వేస్తే 1999 లో భషీరా బాగ్ ఉద్యమం తో టీడీపి కి 10 సంవత్సరాలపైగా అధికారాన్ని ప్రజలు దూరం చేసిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లు ద్వారా సంపద ఒకరి దగ్గరే కేంద్రకరింపబడి ఆర్థిక అసమానతలు పెరిగి ఆర్థిక సంక్షోబానికి కారణమవుతాయని తెలిపారు.స్మార్ట్ మీటర్ల తో మధ్యలో విద్యుత్ ఆగిపోతే చిన్నపిల్లలు బాలింతలు వృద్ధులతో మహిళలు తీవ్ర ఇక్కట్లకు లోనవుతారని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ల వినియోగం తో రైతులు,దళితుల తో కొన్ని వృత్తుల వారికి ఫ్రీ కరెంట్ కోల్పోతారని ఆవేదన చెందారు. ప్రజాగ్రహం మొదలు కాకముందే ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగింపు కార్యక్రమం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు మాధవయ్య ఈశ్వరయ్య,రమణయ్య, చెన్నయ్య, కదిరయ్య,గంగులయ్య ఓబులయ్య, కిరణ్, రమేష్, పాల్గొన్నారు

# చెత్త సేకరణలో కడపకు స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకులు

● రాష్ట్రంలో 3, జాతీయ స్థాయిలో 31వ ర్యాంకు: ఎమ్మెల్యే ఆర్.మాధవి



**కడప జులై 18:-** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకులలో కడప నగరపాలక సంస్థ రాష్ట్రంలో 3, జాతీయస్థాయిలో 31 వ ర్యాంకులు సాధించడం జరిగిందని కడప ఎమ్మెల్యే ఆర్. మాధవిరెడ్డి పేర్కొన్నారు. నూటికి నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ లో భాగంగా ఈ ర్యాంకులను సాధించామన్నారు. గత సంవత్సరం రాష్ట్రంలో ఆరవ ర్యాంకును జాతీయస్థాయిలో 58వ ర్యాంకును సాధించిన నగరపాలక సంస్థ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మన కడప స్వచ్ఛ కడప పేరుతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ నూటికి నూరు శాతం చెత్త సేకరణ సాధించి విజయాన్ని సాధించామన్నారు. రాబోయే రోజుల్లో బెస్ట్ కడప, బెస్ట్ కార్పొరేషన్ స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్రంతో కలిసి ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. పబ్లికే హెల్త్, పారిశుద్ధ్య కార్మికులు, అధికారుల కృషి ఫలితంగా క్షత్రియ శాఖలో మంచి ర్యాంకులు సాధించామన్నారు. రాబోయే రోజుల్లో మొదటి స్థానానికి వెళ్తామనే ఆకాంక్షను వెలిబుచ్చారు. ఈ మీడియా సమావేశంలో టిడిపి యువ నాయకులు మన్సూర్ అలీ ఖాన్ పాల్గొన్నారు

# వైష్ణవి ఘటనలో నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి

● ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష




**ప్రొద్దుటూరు జులై 18:-** వైష్ణవి ఘటనలో నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ విషయమై ఆయన మాట్లాడుతూ సోమవారం స్నేహితుడు లోకేష్ తో కలిసి గండికోటకు వెళ్ళిన మైనర్ బాలిక పసుపులేటి వైష్ణవి హత్య గావింపబడటం, హత్య గావింపబడ్డ విషయం మంగళవారం ఉదయం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిందని, పసి పిల్లలు, మైనర్ బాలికలపై అత్యాచారాలు గడచిన కొద్ది కాలంగా శృతి మించుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కూడా చట్టాల సవరణ చేసి బాధితులకు అండగా నిలబడుతోందని విమర్శించారు. మైనర్ బాలిక అత్యాచార ఘటనలపై గతంలో ఎన్కౌంటర్ లు జరిగిన నేపథ్యము లేకపోలేదని, నాడు ఎన్కౌంటర్ చేసిన పోలీసులకు కూడా ప్రజలు జేజేలు పలికేస్తాయికి విషయం వెళ్లిందంటే ప్రజలు జరిగిన ఘటనపై ఎంతగా ఆవేదను చెంది ఉంటారో అర్థం చేసుకోవచ్చన్నారు. చట్ట సవరణ చేసి కఠిన శిక్షలు అమలు చేస్తున్నప్పటికీ కొందరు చట్టాలు రూపొందించింది తమకోసం కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. అలాంటి ఘటనే తాజాగా గండికోట నందు చోటుచేసుకుందనీ, ఈ సంఘటన బాధాకరమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి, వైష్ణవి ఆత్మకు శాంతి కలిగేలా న్యాయం చేస్తూ ఇంతటి అఘాయిత్యానికి పాల్పడ్డ నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా రానున్న రోజులలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా శిక్షలు అమలు చేయాలని కోరారు.

# అన్నదానం మహా పుణ్యకారం: రీజనల్ ఛైర్మన్ లయన్ షేక్.మహమ్మద్



**రాయచోటి జులై 18:** అన్ని దానాల్లే కల్లా అన్నదానం మహా గొప్ప కార్యమని రీజినల్ ఛైర్మన్ లైన్ మహమ్మద్ తెలిపారు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో సిబ్యాల గ్రామం బలిజిపల్లి వాస్తవ్యులు గుగ్గిళ్ళ వెంకటరమణ 2 వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు గంగాధర్,వెంకటేష్ ల ఆర్థిక సహాయంతో రామాపురం మండలంలోని బండపల్లి టోల్ ప్లాజా సమీపంలోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రీజనల్ ఛైర్మన్ లయన్ షేక్. మహమ్మద్ తెలిపారు.అనంతరం దాతలు గంగాధర్, వెంకటేష్ మాట్లాడుతూ మా తండ్రి కీ.శే.గుగ్గిళ్ళ వెంకటరమణ 2 వ వర్ధంతి సందర్భంగా మా తండ్రి జ్ఞాపకార్థంగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు,దాత కుటుంబ సభ్యులు మరియు ఆశ్రమం మేనేజర్ సుబ్బయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే నిర్వహించాలి




**ప్రొద్దుటూరు జులై 18:-** ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే అని ప్రజలు ఆరోగ్య వారి నుండి రక్షించుకోవాలని డాక్టర్ నల్లబల్లి హిమబిందు తెలిపారు.టిబి రోడ్డు పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని టి బి రోడ్డు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అవగాహన మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశం లో వైద్యాధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు పాల్గొని మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే అన్ని సచివాలయం ల పరిధిలో పాటిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లను వివరించారు. వారానికి ఒక సారి ఈ ఇళ్లలోని తొట్లు, కుండలు, బానలు, కూలర్లు శుభ్రం చేసుకోవాలని చెప్పారు. డెంగ్యూ, మలేరియా జ్వరాలకు సంబందించిన రక్త పరీక్షలు జిల్లా ఆసుపత్రి, అర్బన్ పిహెచ్ సి లో ఉచితంగా చేస్తారని తెలిపారు. ఫ్రైడే డ్రైడే ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాటించడం వల్ల ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొనడం తో మెరుగైన ఆరోగ్యం సమాకూరుతుందని తెలిపారు. అనంతరం పురావీధుల్లో ర్యాలీ తిరగడం జరిగినది.ఈ కార్యక్రమం లో సబ్ యూనిట్ ఆఫీసర్ సాధు శ్రీనివాసులు, సి ఓ ఎం వి సుబ్బారెడ్డి, ఆశా లుతదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి

ధరలకు అనుగుణంగా వేతనాలు అందించాలి



**ప్రొద్దుటూరు జులై 18:-** మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ధరలకు అనుగుణంగా వేతనాలు అందించాలని మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, వైస్ చైర్మన్లు ఖాజామోహిద్దీన్, పాతకోట బంగారు ముని రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు గత కొద్ది రోజులుగా చేస్తున్న సమ్మెకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలలో మంచినీటి సరఫరా చేసే పంప్ ఆపరేటర్లు, బోర్ మెకానిక్ లు, వీధి లైట్లు వేసేవారు, డ్రైవర్లు, ప్లంబర్లు, ఫిట్టర్లు, తదితర ఇంజనీరింగ్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది నెలకు 15000 అతి తక్కువ జీతంతో జీవిస్తున్నారని, గత 7 సంవత్సరాలుగా జీతం పెంచలేదని ఆవేదన వెలిబుచ్చారు. జీఓ ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం జీతం రూ 21000, రూ 24500 కు పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 75000 రిటైర్ మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, ఎక్స్ గ్రేషియో 5 లక్షల నుండి 7 లక్షలకు పేంచాలని, దహన సంస్కారాల కు ఇచ్చే మొత్తం రూ 15 వేల నుండి రూ20 వేలకు పెంచాలని, వయో పరిమితి 62ఏళ్ళకు పెంచాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 28 వ వార్డు కౌన్సిలర్ పాతకోట వంశీధర్ రెడ్డి, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ



**యాడికి, జూలై 18 :-** యాడికి మండలం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, యాడికి 4 సచివాలయం కు సంబంధించినటువంటి 2023 నుండి 2025 వరకు రికార్డులు పరిశీలించడం జరిగినది , ఇందులో గర్భవతులు మరియు పిల్లల వైద్య సేవలు గురించి ఆన్లైన్ నమోదు ప్రక్రియ గురించి పరిశీలించడం జరిగినది ఈ సమావేశంలో గర్భవతులు మరియు చిన్నపిల్లల నమోదులో ఉన్నటువంటి లోపాలను ఆన్లైన్లో సరి చేసుకొనుటకు తగు సూచనలు ఇవ్వడం జరిగినది , మరియు ఏఎన్ఎం లకు ఎంఎల్ హెచ్ పి లను సమావేశపరిచి ఇకమీదనైనా ఇటువంటి తప్పులు జరగకుండా సకాలంలో గర్భవతులు మరియు పిల్లల సేవలు ఆన్లైన్లో క్రమబద్ధీకరించుకోవాల్సిందిగా శిక్షణ ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి డిపిఎమ్ఓ, కిషోర్ కుమార్ డిపిఓ, జరీనా ఎం ఐ ఎస్ విభాగం నుండి, డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి, సిహెచ్ఓ జుబేదా సూపర్వైజర్లు రాంప్రసాద్ గౌడ్, శోభకుమారి, ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## గాడిదలకు నిలయం.. సిపిఎం కార్యాలయం



**ఉరవకొండ జూలై 18:-** ఉరవకొండ పట్టణంలోని సిపిఎం కార్యాలయం గాడిదలకు నిలయంగా మారింది. వేలాది రూపాయలు పోగుచేసి నిర్మించిన కార్యాలయం నేడు ఆలనా పాలనకు నోచుకోవటం లేదనే విమర్శలు గుప్పిస్తున్నారు. కార్యాలయం ఎదుటే అపరిశుభ్రత తాండవిస్తోంది. ఆవాసాల మధ్య కూర్చున్న చెత్తను ఆవరణంలో కుప్పలు తెప్పలుగా వేస్తున్న పట్టించుకునే కార్యకర్తలే కరువయ్యారు. గతంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఉరవకొండలో బలంగా ఉండేది. విద్యార్థి సమస్యలపై ఉద్యమించేవారు. నేడు ఆ పరిస్థితి కనుమరుగయ్యింది. కనీసం విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల అవసరాలకు కార్యాలయాన్ని వినియోగించిన దాఖలాలు మచ్చుకైనా లేవు. చదువుకోటానికి ఏ విద్యార్థికైనా ఇస్తే చదువు పోరాడు సూక్తికి కనీసం సార్థకం అవుతుంది. సిద్ధాంతాలు కలిగిన పార్టీలో ఆధిపత్య పోరు తో కార్యకర్తలు సతమతమవుతున్నారు. ఒకరు రైట్ అంటే మరొకడు లెఫ్ట్ దారి. తద్వారా వామపక్ష భావజాలం కనుమరుగయ్యే ప్రమాద పరిస్థితికి సిపిఎం పార్టీ చేరుకుంది. జిల్లా అధిష్టానం తక్షణమే స్పందించి కార్యాలయ పరిరక్షణపై అతి జరుగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## డ్రోన్, “శక్తి” టీమ్‌ల నిఘాలో విద్యాసంస్థలు



**కడప జులై 18:-** నగరంలోని కళాశాలలు, పాఠశాలల సమీపంలో ఆకతాయిల ఆటకట్టించేందుకు జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతున్నారు. శుక్రవారం ఉదయం శక్తి టీముల ఆధ్వర్యంలో ఆయా కళాశాలలు, పాఠశాలల వద్ద బాలికలు, మహిళలకు భద్రతపై భరోసా కల్పిస్తూ అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిపై దృష్టి సారించారు. మహిళలను వేధించే ఆకతాయిలను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు వీలుగా చర్యలు చేపట్టారు. మహిళల భద్రత మరియు శాంతి భద్రతలను కాపాడేందుకు కడప జిల్లా పోలీసులు నిరంతరం విజిలెంట్‌గా వ్యవహరిస్తున్నారు. మహిళా పోలీస్ స్టేషన్ సి.ఐ ఎల్లమరాజు, ఎ.హెచ్.టి.యు ఎస్.ఐ శాంతమ్మ, ‘శక్తి’ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు రహిత సమాజం నిర్మిద్దాం: పట్టణ సీఐ చాంద్ బాషా

**పులివెందుల అర్బన్ జులై 18:** మత్తు రహిత సమాజ నిర్మాణానికి మనందరం కలిసికట్టుగా కృషి చేయవలసిన అవసరం ఉందని పట్టణ సీఐ చాంద్ బాషా పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు అధ్యక్షతన స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మరియు ఎన్ ఎస్ ఎస్ ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని లకు మాదక ద్రవ్యాల నిర్మూలన పై శుక్రవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమం లో పట్టణ సీఐ చాంద్ బాషా మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో స్నేహం మాటున సరదాగా మత్తు అలవాటు తో నేటి యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోంది అని ఇలాంటి తరుణం లో మనందరం కలిసికట్టుగా మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య మాట్లాడుతూ ఈ తరం కొంతమంది యువతులు మత్తు పదార్థాల అలవాటు కారణం గా రేపటి తల్లులు అయ్యే సమయంలో అనేక సమస్యలు ఎదుర్కొంటూ ఉన్నారని, ఈ మత్తు పదార్థాలు అలవాటు ఉన్న వారి ఆరోగ్యం క్షీణించడం తద్వారా ఆ కుటుంబం ఆర్థికంగా వెనుక బాటు పడటం తో పాటు సమాజం లో గౌరవం కోల్పోవడం జరుగుతుంది అన్నారు. ప్రముఖ వ్యాఖ్యాత రొటేరియన్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాజం లో గౌరవం గా ఉండాలంటే ప్రతి కుటుంబం లోనూ ఆరోగ్యం గా ఆనందం తో ఉండాలంటే మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దు అని అలాగే తోటి వారికి మత్తు పదార్థాల పై అవగాహన కల్పించాలన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ బాల నారాయణ, ఉమెన్స్ సెల్ కో. ఆర్డినేటర్ విజయలక్ష్మి, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ లిఖిత, సృజన,సేవాసమితి సభ్యులు చాంద్ బాషా పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




**పత్తికొండ జూలై 18:-**ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు పత్తికొండ డివిజన్లో ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఈశ్వర్ రెడ్డి భవనం లో ఆటో డ్రైవర్ల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు ఎం. రవిచంద్ర అధ్యక్షతన వహించగా సిఐటియు జిల్లా నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆటో కార్మికులకు పత్తికొండ డివిజన్ లో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆటో కార్మికులు పత్తికొండలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, గత ప్రభుత్వం హయాంలో ఆటో కార్మికులకు సంవత్సరానికి 10 వేలు వచ్చేవని ఈ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ఆటో కార్మికుల సంక్షేమం ఏ కోశానా పట్టించుకోవడంలేదని అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులకు అండగా ఉండి ప్రభుత్వం నుంచి రావలసిన పథకాలను రావడానికి ఉద్యమాల ద్వారా అయినా కృషి చేస్తామని, వారి అభ్యున్నతికి పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు రమేష్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మోహన్, గిడ్డయ్య శేఖర్, రమేష్ ,లాలు భాష తదితరులు పాల్గొన్నారు. **పత్తికొండ ఆటో కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక.** సిఐటియు పత్తికొండ గుత్తి లైన్ ఆటో కార్మిక సంఘం నూతన అధ్యక్షులుగా శేఖర్, కార్యదర్శిగా పరమేష్, ఉపాధ్యక్షులుగా గిడ్డయ్య, సహాయ కార్యదర్శిగా లాలు భాష, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయండి

• జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు జూలై 18:-** అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇసుక రవాణాను పటిష్టంగా పర్యవేక్షణ చేయాలని రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. హంద్రీ, తుంగభద్ర ఇసుక రీచ్ ల వద్ద అక్రమ ఇసుక రవాణా కు సంబంధించి పత్రిక లలో ప్రతికూల వార్తలు వస్తున్నాయని, రెవెన్యూ, పోలీస్ అధికారులు తనిఖీ చేస్తున్నారా, లేదా అని కలెక్టర్ రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆరా తీశారు.అక్రమ ఇసుక రవాణా పై వస్తున్న వార్తలపై వెంటనే స్పందించి పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు వెళ్లి తనిఖీ చేసి కేసులు పెట్టి వాహనాలను సీజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నప్పటికీ విఆర్ఓ లు సమాచారం ఇవ్వకుండా ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఇప్పటి వరకు అక్రమ ఇసుక రవాణా కు సంబంధించి తీసుకున్న చర్యలపై నివేదికలు పంపాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు టౌన్ డి.ఎస్.పి బాబు ప్రసాద్, ఆర్టీవో భరత్, మైనింగ్ అధికారి రవి చంద్, భూగర్భ జలాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## మా అనుభవంలోనే భూమి



**కడప రూరల్ జూలై 18:-** ఫాతిమా ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీకి సంబంధించిన 2.52 ఎకరాల భూమి తమ ఆధీనంలోనే ఉందని, ఇక్కడికి వచ్చి తమ భూమి అంటూ కొంతమంది చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జావిద్ పేర్కొన్నారు. శుక్రవారం మెడికల్ కళాశాలలోని సెక్రటరీ చాంబర్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005వ సంవత్సరంలో భూ యజమాని వద్ద నుంచి 2.52 ఎకరాల భూమి కొనుగోలు చేశానని తెలిపారు. దీనికి సంబంధించిన మధ్యవర్తి వెంకటసుబ్బయ్య కు ఈ విషయం తెలుసని చెప్పారు. డాక్యుమెంట్లో 1.25 ఎకరాలు రిజిస్టర్ అయిందని, 1.25 ఎకరాలు మిస్ ప్లేస్ అయి ఉందని పేర్కొన్నారు. దీనికి కూడా తాము డబ్బు చెల్లించామని చెప్పారు. తాము కొనుగోలు చేసిన తర్వాత బైపాస్ రోడ్డు రావడంతో భూమికి డిమాండ్ పెరిగిందని తెలిపారు. బైపాస్ రోడ్డులో తమ స్థలం పోయిందని, దీనికి నష్టపరిహారం ప్రభుత్వం తమకే చెల్లించిందని పేర్కొన్నారు. ఒకటిన్నర సంవత్సరం క్రితం ఆన్లైన్ చేయమని తాసిల్దార్ కార్యాలయానికి వెళ్ళామని చెప్పారు. సర్వే చేసిన తర్వాత 1.25 ఎకరాలు రిజిస్టర్ అయిందని, మిగిలినది లేదని తమ దృష్టికి రెవిన్యూ అధికారులు తీసుకువచ్చారని తెలిపారు. ఇది వాస్తవమేనని, తమ అనుభవంలో ఉన్నట్లు సర్వేయర్ రిపోర్టు కూడా ఇచ్చారని పేర్కొన్నారు. 20 సంవత్సరాల నుంచి తమ భూమి జోలికి ఎవరూ రాలేదని ఇప్పుడు తమదంటూ కొందరు వచ్చి దౌర్జన్యానికి పాల్పడడం బాధాకరమని చెప్పారు. తమ ఆధీనంలో ఉన్న భూమిని ఎవరు ఆక్రమించాలని చూసినా చట్ట ప్రకారం ఎదుర్కొంటామని తెలిపారు.

## పాత పెన్షన్ విధానం అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్

• ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు



**కడప జూలై 18:-** 2003 డీస్సీ ఉపాధ్యాయ ఫోరమ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వై ఎస్ ఆర్ కడప జిల్లా ల కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా కన్వీనర్ గుజ్జల తిరుపాల్ అధ్యక్షతన శాంతియుత నిరసన కార్యక్రమం శుక్రవారం ధర్నా చేయడం జరిగిందని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రము లో దాదాపు 10892 ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం 03-03- 2023 సంవత్సరం లో ఇచ్చిన మెమో 57 ద్వారా పాత పింఛన్ విధానం అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంతో న్యాయబద్ధమైన ధర్మంగా ఇవ్వాల్సిన ఉద్యోగ ఉపాధ్యాయులకు 1.9.2004 ముందు నియామకం పొందిన వారికి పాత పెన్షన్ విధానాన్ని దేశంలో దాదాపు 16 రాష్ట్రాలు ఇంప్లిమెంట్ చేశాయి మరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అమలుపరిచి మా కుటుంబాలకు న్యాయం చేయాలని జిల్లా కన్వీనర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాబోయే కాలంలో ఈ ఉద్యమాన్ని శాంతియుత నిరసన ద్వారా రాష్ట్ర శాఖ ఇచ్చే పిలుపుమేరకు వచ్చే మాసంలో ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమాన్ని తెలియజేసి ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లక్కీ మా అందరి యొక్క ఘోష ఆవేదన మీరు విని న్యాయం చేస్తారని నమ్మకంతో దాదాపు 13 నెలలు కాలం ఎదురు చూశాం కానీ స్పందన లేకపోవడంతో మేము ఈరోజు శాంతియుత నిరసన ద్వారా మీకు తెలియజేస్తున్నాం కావున ఇప్పటికైనా ప్రభుత్వంలో ఉన్నటువంటి అధికారులు ప్రభుత్వ పెద్దలను తప్పుదోవ పట్టించుకోకుండా కేవలం ముగ్గురు ఐఏఎస్ అధికారులకు మాత్రమే గత ప్రభుత్వంలో 57 మెమోను ఉద్యోగ ఉపాధ్యాయులైన మమల్ని కనుకరించకపోవడం చాలా బాధాకరం అందుకే కూటమి ప్రభుత్వంలోని పెద్దలు మా యొక్క ఆవేదనను అర్థం చేసుకొని తప్పకుండా 57 మెమో ద్వారా పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కోరుకుంటున్నాం లేని పక్షంలో కోర్టు ద్వారా మా యొక్క హక్కులను సాధించుకోవడానికి ఏమాత్రం వెనుకంచ వేయబోమని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్నటువంటి అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఇవ్వడం జరిగింది వారందరికీ వారందరికీ ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. కావేటి ఉదయ్ భాస్కర్, కురుకూటి సుధాకర్, మిద్దె ప్రవీణ్ కిరణ్, కె. వీర ప్రతాప్, బండి. నాగేశ్వర్ రెడ్డి, కె. సునీత, కె. శోభారాణి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేంపల్లెలో శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత



**వేంపల్లి జూలై 18:-** వేంపల్లె పట్టణంలో 121సంవత్సరాలు చరిత్ర గల శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆషాఢమాసం చివరి శుక్రవారం పురస్కరించుకుని నూట ఇబ్బంద్రు నగర ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాతకు శాకాంబరీ దేవిగా అలంకరించామని తెలిపారు. ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఉదయం అమ్మవారికి వేద మంత్రాలతో పంచామృతాఅభిషేకం,కుంకుమార్చన,నివేదన,మంత్రపుష్పం,మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.అనంతరం కర్నాటక నుండి ప్రత్యేకంగా తెప్పించి న పండ్లు,కూరగాయలతో అమ్మవారిని శాఖంబరి దేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్,ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు,మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ,ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు,ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు,మహిళా మండలి,ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దేశభక్తికి, సేవాభావానికి ప్రతీక స్కౌట్స్

**• జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం**




**రాయచోటి జులై 18:-** పాఠశాల విద్యాశాఖ గౌరవ కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్కౌట్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం సూచించారు. రాయచోటి గాలివీడు రోడ్డు మార్గానగల అర్చన కళాశాలలో శుక్రవారం ఉదయం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లోని 250 మంది యూనిట్ లీడర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ లీడర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి స్కౌట్ శిక్షణ దోహదపడుతుందన్నారు. పి ఎం శ్రీ పాఠశాలల నుండి అవగాహన సమావేశానికి గైర్హాజరు అయినవారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ స్కౌట్ లో ప్రవేశం పొందడం వల్ల విద్యార్థులకు దేహదారుఢ్యం తో పాటు విద్య, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం లభిస్తుందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్లకు గౌరవ వేతనం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం అర్చన కళాశాల కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ వలన నిజాయితీ, సుగుణ శీలత, ధైర్య సాహసాలు, సేవాగుణం లాంటి ఉత్తమ పౌరసత్వ లక్షణాలు విద్యార్థుల్లో పెంపొందుతాయన్నారు. స్కౌటిజం ద్వారా మెరుగైన సమాజం ఏర్పడుతుందన్నారు.అనంతరం స్కౌట్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం పాఠశాలల్లో నిర్వహించవలసిన స్కౌట్ కార్యకలాపాల గురించి వారికి అవగాహన కలిగించారు. స్కౌట్ నందు ప్రవేశం పొందిన విద్యార్థుల, యూనిట్ లీడర్ల వివరాలను జూలై 31వ తేదీ లోపల జిల్లా స్కౌట్ కార్యాలయానికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, అసిస్టెంట్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి,అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్స్ మహమ్మద్ ఖాన్, సుజాత, స్కౌట్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సభ్యులు లక్ష్మీరెడ్డి, స్కౌట్ మాస్టర్స్, గైడ్ కెప్టెన్స్, కబ్ మాస్టర్స్, ఫ్లాక్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపవరింగ్ మైండ్స్ లీడింగ్ టెక్నాలజీస్ అంశంపై వర్క్ షాప్




**రాయచోటి జులై 18:-** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు ఎంపవరింగ్ మైండ్స్ త్రు లీడింగ్ టెక్నాలజీస్ అనే అంశంపై ఒక రోజు వర్క్షాప్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ ఈ శేషు మరియు ఎం. చక్రధర్ (అమెరికా ) హాజరయ్యారు. వారు మాట్లాడుతూ టెక్నాలజీ రంగంలో దూసుకెళ్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్ మరియు కంప్యూటర్ విజన్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించారు. విభాగంలో జరుగుతున్న తాజా పరిశోధనలు, మిషన్ లెర్నింగ్ మరియు డీప్ లెర్నింగ్ పద్ధతుల వాడుకపై ఆసక్తికరమైన విజ్ఞానాన్ని పంచారు. డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్‌లో చిత్ర విశ్లేషణ, ఫీచర్ ఎక్స్‌ట్రాక్షన్, ఫిల్టరింగ్ టెక్నిక్స్ వంటి అంశాలపై ప్రాక్టికల్ ప్రదర్శనలు నిర్వహించారు. అలాగే కంప్యూటర్ విజన్ రంగంలో ఆబ్జెక్ట్ డిటెక్షన్, ఫేస్ రికగ్నిషన్, ట్రాకింగ్ మెకానిజమ్స్ వంటి సాంకేతికతను విద్యార్థులతో పంచుకున్నారు.విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు నిపుణులు విస్తృతంగా సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులలో పరిశోధనాపై ఆసక్తిని పెంపొందించేందుకు ఈ వర్క్‌షాప్ ఎంతగానో దోహదపడిందని ఉపాధ్యాయ, మరియు విద్యార్థి వర్గం అభిప్రాయపడింది. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు పరిశోధనా దృక్పథంతో కొత్త ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. "ప్రపంచంలో ప్రతిరోజూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులు అప్‌డేట్ అవ్వాలని, సరికొత్త టెక్నాలజీ అంశాలపై ఫోకస్ చేసి వర్క్‌షాపులు, సెమినార్లు తరచూ నిర్వహిం చడం ద్వారా వారికి నైపుణ్యం కల్పించాలన్నదే మా ధ్యేయం ," అని పేర్కొన్నారు.ఈ వర్క్‌షాప్ నిర్వహణలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఆహ్లాదంగా స్వీకరించారు.

## ఆర్టీసీ సిబ్బందిచే అపారిశుద్ధ్య పనులు.

**• చట్టం దృష్టిలో అందరూ సమానులే • కాలం మారింది మనుషులు మారారు అధికారుల తీరు మారాలి. • అపరిశుద్ధ్య పనుల నిధులు హాంఫట్ • సిబ్బందికి వెట్టి చాకిరి నుంచి విముక్తి లేదా?!**





**ఉరవకొండ జూలై 18 :-** ఉరవకొండ ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్, ఎస్టిఐ అధికారిని నియంతలా వ్యవహరిస్తున్నారు. కార్మికులచే ఊడిగం చేయిస్తున్నారు. స్థానిక డిపో మేనేజర్, ఎస్ టి ఐ కొందరి సిబ్బంది చేత మురుగుదొడ్లు, స్నానపు గదులు శుభ్రం చేయిస్తున్నారనే ఆందోళన సర్వత్రా వ్యక్తం చేస్తున్నారు. అపరిశుద్ధ్య పనుల కేటాయింపునకు సంబంధించిన నిధులు కేటాయించారు. అయితే అధికారులు వాటిని హంఫట్ మనిపించారు. ఈ కారణంగా సిబ్బంది చేత చేయకూడని ఆపరిశుద్ధ పనులు చేయించి కవరింగ్ కోసం పెయింటింగ్ చేయించటం విమర్శలకు దారితీస్తోంది. రాష్ట్ర చరిత్రలో ఏ డిపోలోను, సిబ్బంది చేత ఇలాంటి పనులు చేయించిన దాఖలాలు మచ్చుకైనా లేవు. బహుశా ఇది ఉరవకొండ ఆర్టీసీ డిపో చరిత్రలో తొలి సంఘటన కావడం కొసమెరుపు. కాలం మారింది మనుషులు మారాలి అధికారుల తీరు మారాలి. చట్టం దృష్టిలో అందరూ సమానులే. అధికారులైన సిబ్బంది అయినా ఒక్కరే. కంప్యూటర్ యుగంలో సైతం అధికారులు మా రూటే సపరేటు సిబ్బంది రూటు సపరేటు అంటే అది గుడ్ సర్వెంట్ బ్యాడ్ మాస్టర్ అన్న చందంగా ఉంటుంది. యాజమాని ఉద్యోగి మధ్య సత్స సంబంధాలు సక్రమంగా కొనసాగాలి అంటే సమ భావన చూపాలి. అంతేగాని కార్మికుల చేత ఊడిగం చేయిస్తూ, కార్మికులను బానిసలుగా చూసే భావన అధికారుల్లో తొలగిపోవాలి. అప్పుడే వ్యవస్థ బాగుపడుతుంది. నిధుల దుర్వినియోగంపై, సిబ్బందిచే ఊడిగం చేస్తున్న సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకొని, వెట్టి చాకిరి విముక్తి ప్రసాదించాలని స్థానికులు కోరుతున్నారు.

## పోరాటయోధుడు కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి

**• 28వ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు**



**యాడికి, జులై 18 :-** యాడికి మండలం స్వాతంత్ర సమరయోధుడు అనంతపురం జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో మూల స్తంభం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,నిరంతరం పేదల పక్షాన పోరాడిన పోరాటయోధుడు కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం యాడికి మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు అభిమానులు మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు వికే ప్రదీప్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, జూటూరు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లి గ్రామంలో భూస్వామి కుటుంబంలో జన్మించిన వి.కే ఆదినారాయణ రెడ్డి నిత్యం నిరుపేద బడుగు బలహీన వర్గాల కోసం పేద ప్రజల కూలి డబ్బులు కోసం పోరాటాలు చేస్తూ భూస్వాములకు ఎదురు తిరిగి అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించారు. ఆయన కరువు ప్రాంతం అయినటువంటి రాయలసీమకు కృష్ణా జలాలు మళ్లించాలని ఉద్దేశంతో ఆనాడు అనేక రూపాలలో ప్రభుత్వం పైన పోరాటాలు చేసి ఇది సాధ్యమా అని అనుకున్న ప్రభుత్వాలు గానీ ,మేధావులుగాని ఆశ్చర్యపోయేలా ఈనాడు కృష్ణా జలాలు రాయల సీమకు వస్తున్నాయంటే కామ్రేడ్ వి.కే ఆదినారాయణ రెడ్డి ఆలోచన విధానమే ఎందుకు నిదర్శనం. ముఖ్యంగా యాడికి కాలువకు కామ్రేడ్ వి కే ఆదినారాయణ రెడ్డి పేరు పెట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పంపాలని తీర్మానించారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి సిపిఐ సీనియర్ నాయకులు శ్రీరాములు, నీలూరు లక్ష్మయ్య సంజీవరెడ్డి నారాయణరెడ్డి, విశ్వనాథరెడ్డి పాపిరెడ్డి, జూటూరు బషీర్, గరిడి శివన్న రామయ్య వెంకటయ్య చౌడప్ప, ఎల్ అండ్ టి రసూల్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్న కుళాయి రెడ్డి సిపిఐ యూత్ నాయకులు జూటూరు మహబూబ్ రబ్బాని నాయకులు వెంకటస్వామి నారాయణస్వామి కాలనీవాసులు వెంగమ నాయుడు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బుద్ధునితో నా ప్రయాణం నాటకానికి ప్రేక్షకులచే మంచి స్పందన



**కర్నూలు జులై 18:-** ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో కర్నూలు లోని సి క్యాంపు లో ఉన్న రైతు బజార్ ప్రక్కన టీజీవి కళాక్షేత్రంలో జరిగిన బుద్ధినితో నా ప్రయాణం అనే బుద్ధ అంబేద్కర్ తెలుగు నాటకానికి భారీగా స్పందన లభించింది, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బుద్ధుని బుద్ధ గమ్యాన్ని ఎందుకు ఉన్నత భావించాడు, లక్షల మంది ప్రజలకు బౌద్ధ ద మమ్ వైపు నడవడానికి కారణం ఈ నాటకకు మనకు తెలియజేస్తుంది జూలై 1 వ తారీకు నుండి జూలై 31 తారీకు వరకు ఈ నాటకాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రదర్శింప బోతున్నారు, బాగ ఆంధ్ర ప్రదేశ్లో లో మొట్టమొదటి ప్రదర్శన కర్నూల్ నగరంలో జరిగింది, దీనికి బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు వై హరిబాబు, ముఖ్య అతిథిగా పాల్గొన్న బుద్ధ వందనం చెప్పించారు, కర్నూలు జిల్లా అధ్యక్షురాలు నాగమ్మ పూలే జ్యోతి వెలిగించడం, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నక్కల మిట్ట శ్రీనివాసులు బుద్ధుని చిత్రపటానికి పూలమాల సమర్పించారు, సామాజిక ఉద్యమ నాయకులు కొవ్వపాలెం శ్రీనివాసులు అంబేద్కర్ పటానికి పూలమాల వేశారు, రెండు గంటల పది నిమిషాలు ఉన్న ఈ నాటకాన్ని అత్యంతగా వీక్షించారు, ప్రేక్షకులకు టీజీవీ కళాక్షేత్రం హౌస్ ఫుల్ తో ప్రేక్షకులు ఎగబడి చూశారు, బి ఎస్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పని ప్రముఖులు డాక్టర్ బ్రహ్మారెడ్డి డిఎస్పి మహబూబ్బాషా సురేంద్రనాథ్ డాక్టర్ నాగప్ప , కే వి పిఎస్ ఆనంద్ బాబు, పత్తి ఓబులయ్య, పట్నం రాజేశ్వరి, డి రామశేషయ్య, దామోదరం రాధాకృష్ణ, ట్రాన్స్ డి ఈ శివకుమార్, డాక్టర్ హరిప్రసాద్, శేష పని, నంది విజయలక్ష్మి, మోహన్, మొహమద్ మియా, ఆదినారాయణ రెడ్డి, ఆర్టీసీ యూనియన్ రాబర్ట్, ఓబులయ్య, రామలింగం, పి రంగస్వామి, కర్నూలు జిల్లా అధ్యక్షులు పూసలూరి చిరంజీవి పాటు అనేకమంది పాల్గొనగా అద్భుతంగా విజయంతో చేకూర్చింది, ఇంతటి గొప్ప వివరాలు తెలియజేసిన అనంతపురం జిల్లా బీరప్ప మ్యారేజ్ బ్యూరో నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు,

## చలో విజయవాడ ఆర్ఎంపిల ఆత్మీయ సమావేశం

**విజయవాడ జులై 18:-** విజయవాడ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కొరకు ఆర్ఎంపీ పి.ఎం.పి తదితర సంఘాల సభ్యులకు నాయకులకు సభ్యుడు కోసం పనిచేయు సంఘ నాయకులకు సభ్యుడి శ్రేయస్కరం కోసం ఐకమత్యంగా అన్ని సంఘాల నాయకులు గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమావేశం విజయవాడ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రెస్ క్లబ్ గాంధీ నగర్ నందు అంశము 429 జీవో 465 జీవో లను ఆధారంగా ప్రభుత్వం గ్రామీణ వైద్యుల సమస్య లు త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటూ ఆత్మీయ సమావేశం ఆర్ఎంపి పి.ఎం.పి సభ్యులు నాయకులు అందరూ కీ ఇదే మా ఆహ్వానం నిస్వార్థంగా సభ్యులకు గ్రామీణ వైద్యుల సమస్యలు కొరకు పోరాడే వారు తప్పనిసరిగా ఆత్మీయ సమావేశానికి రావలసిందిగా కోరుచున్నాము గ్రామీణ వైద్యులు సమస్య లు పరిష్కారం కోసం మీ అభిప్రాయం ఆత్మీయ సమావేశం లో పాల్గొని మీ అభిప్రాయం తెలియజేయండి అహంకారానికి పోయి వాళ్ళు చిన్న మేము పెద్ద అనే తారతమ్యాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా పోరాడిన నాడే గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం అవుతాయి ఐకమత్యం లేక స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు గ్రామీణ వైద్యుల సమస్యలు శాశ్వత పరిష్కారం కాలేదు ఉత్తమ నాయకులు సభ్యుల కొరకు పనిచేయు సంఘాలు పెడరేషన్ నాయకులు గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కొరకు ఐకమత్యంగా ఆత్మీయ సమావేశంలో పాల్గొని సమావేశం విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము జాతీయ ఆర్ఎంపి పి ఎం పి సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు విజయవాడ 9885395466

## శక్తి యాప్ సేవలు వినియోగించుకుని పోలీసు భద్రత పొందండి




**కడప రూరల్ జులై 18:-** శక్తి యాప్ మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందనిశక్తి టీమ్ మహిళా ఎస్.ఐ శాంతమ్మ పేర్కొన్నారు. శక్తి యాప్ ఆవశ్యకత,ప్రాధాన్యత గురించి శు క్రవారం కడప నగరంలోని కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు 'శక్తి' టీమ్ మహిళా ఎస్.ఐ శాంతమ్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత. రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన 'శక్తి' యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా శక్తి యాప్ టీమ్ సభ్యులు మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికలు కు ఈ శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి మహిళ విద్యార్థులు బాలికలు సెల్ఫోన్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి సూచించారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయగా పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీయొక్క సమస్యను ,ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు.మహిళలు , చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల పై డయల్ 100,112, చైల్డ్ లైన్ 1098, గృహ హింస 181, మహిళ వేధింపులు 1091,సైబర్ టోల్ ఫ్రి 1930, సైబర్ మిత్ర, సంబంధిత పోలీసు వారికి తక్షణమే సంప్రదించి పోలీసు వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని మహిళా ఎస్.ఐ శాంతమ్మ సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, మహిళా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కదిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ అనసూయను సన్మానించిన భాజపా జిల్లా నాయకులు జయరాం



**కదిరి జులై 18:-** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు కదిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులు అయినా జనసేన పార్టీ నంబుల పూలకుంట మండల అధ్యక్షులు కూటమి ప్రభుత్వం గెలవటానికి మండలంలో తన పాత్ర పోషించిన వారిని కూటమి ప్రభుత్వం గుర్తించి మేకలచెరువు చౌదరి సతీమణి అనసూయ ని భారతీయ జనతా పార్టీ సత్యసాయి జిల్లా సమాచారం జయరాములు ఆధ్వర్యంలో నేడు మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపి శాలువ కప్పి సన్మానించడం జరిగింది. మార్కెట్ యార్డ్ చైర్మన్ ను సన్మానించిన వారిలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు గొందిపల్లి రెడ్డెప్ప,ఈశ్వర్ ఉన్నారు.

# భేతాళ కథల్లా బిఆర్‌ఎస్ అవినీతి!

కాళేశ్వరంపై కట్టుకథలు...ఫోన్ ట్యాపింగ్‌పై పిట్టకథలు...కారు రేసింగ్‌పై దబాయింపులు..అప్పులపై కాలర్ ఎగవేతలు...ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అవినీతి కథలు భేతాళ కథల్లా తోసుకుని వస్తున్నాయి. కెసిఆర్ కుటుంబ పాలనలో జరగని అవినీతి లేదు. వారి బాగోతం అంతాఇంతా కాదు. అవన్నీ పక్కన పెట్టి మళ్లీ అధికారంలోకి రావడమెలా అన్నదే ఇప్పుడు వారు వేసుకున్న స్కెచ్. ప్రజలను మరోమారు బురిడీ కొట్టించాలి. తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించాలి. ఈ పద్దతిలో బిఆర్‌ఎస్ రాజకీయాలు నడుస్తున్నాయి. పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, అక్రమంగా వేలకోట్లు సంపాదించి...రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. రేవంత్‌ను విమర్శించడం, కాంగ్రెస్‌ను విమర్శించడంపనిగా పెట్టుకున్నారు. గంటోఓ అంశంతో తెరపైకి వస్తున్నారు. ఓ వైపు కెటిఆర్, మరోవైపు హరీష్ రావు..మధ్యలో కొందరు అప్పుడప్పుడూ వస్తుంటారు. వీరికంతా ఒకటే...విమర్శలతో ప్రభుత్వాన్ని బద్నాం చేయాలి. అర్జంటుగా గద్దెనెక్కాలి అన్న యావ. మరీముఖ్యంగా కెటిఆర్ ఈ విషయంలో చాలా తొందరగా ఉన్నారు. అందుకే మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది. దీనిని భరించలేక పోతున్నారు. 18 నెలలు దాటడంతో ఇంకెంతకాలం అన్న రీతిలో అపసోపాలు పడుతున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. కాంగ్రెస్ అవినీతి చేస్తే విమర్శించాల్సిందే. కానీ అవినీతిపరులు కాదు. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్‌ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. విచారణలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. వాటికి సమాధానం చెప్పే ధైర్యం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయించి అమలు చేస్తోంది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. అప్పుడే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే.. కాంగ్రెస్ వాళ్లు కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్న విషయాన్ని గమనించడం లేదు. అధికారమత్తులో పడ్డవారికి ప్రజల ఈఛడింపులు కనిపించడం లేదు. ఉతికి ఆరేసినట్లు ఓడించినా బుద్ది తెచ్చుకోవడం లేదు. కొందరు ఎమ్మెల్యేలు జారుకున్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో క్రరుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమన్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. కాళేశ్వరం అవినీతిలో ఇప్పటికే ఇంజనీర్లు పట్టుబడ్డారు. వారే వేలకోట్లు పోగేస్తే..ఇక అసలునాయకులు ఎంత బొక్కారో ప్రజలు గమనించాలి. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇక్కడ కాంగ్రెస్‌తో ప్రేమతో పట్టం కట్టలేదని గుర్తించాలి. ముందుగా అర్జంటుగా బిఆర్‌ఎస్‌ను సాగనంపే ప్రక్రియలో కాంగ్రెస్‌కు



ఓటేశారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్‌ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి చూపారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. అది కూడా అరకొర రైతులకే లబ్ది చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది.ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని బజారున పడేసిన పాపం కూడా బీఆర్‌ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో సమాధానం చెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబసభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేయాల్సిందే. అలా చేయకుంటే కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. అప్పులు తగ్గించుకునే క్రమంలో కొన్న పథకాల అమలును కూడా సమీక్షించాలి. గుదిబండ పథకాలకు పాతరేయకుంటే తెలంగాణ మరింతగా అప్పుల్లో కూరుకుపోగలదు.

## హామీల అమలుతో రేవంత్ సత్తా

- పథకాలను గట్టెక్కించే యత్నం
- సత్తా చాటుకునే నేతగా ప్రయత్నం

**హైదరాబాద్,జూలై18:** ఉచిత బస్సు వచ్చింది. రుణామాఫీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్లు మొదలయ్యాయి. బిసిల రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ తీసుకుని వస్తున్నారు. ఇలా ఒక్కో పథకాన్ని గట్టెక్కించేందుకు అధికార కాంగ్రెస్ బలాన్ని సమీకరించుకుంటోంది. ఇచ్చిన హామీల కోసం నానా తంటాలు పడుతోంది. ఎందుకంటే కెసిఆర్ పాలనలో లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిపోయారు. వాటి వడ్డీలు మోయలేని భారంగా మారాయి. వాటిని తీర్చుకుంటూనే ముందుకు సాగాలి. సకాలంలో జీతాలు ఇవ్వాలి. సకాలంలో పెన్షన్లు ఇవ్వాలి. ఇవన్నీ ఓ విషమ పరీక్షగానే చూడాలి. అయితే ఇవన్నీ కాంగ్రెస్‌కు ఎక్కడ మంచి పేరు తెచ్చి పెడతాయో..స్థానిక ఎన్నికల్లో తమకు పరాభవం తప్పదేమో అన్న భయం ఇప్పుడు బిఆర్‌ఎస్‌లో ఆవరించింది. అందుకే బిఆర్‌ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని అంటున్నారు. బనకచర్లతో తెలంగాణ వట్టిపోతుందని బాదుకుంటున్నారు. ఇలా రోజుకొక డ్రామాతో బిఆర్‌ఎస్ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారు. రుణమాఫీ పూర్తిగా చేయలేదని కొందరికే అందిందని, అందరికీ అమలు కాలేదని అంటున్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించి పారిపోయారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్‌ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్‌ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు చేయడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమర్శలకు దిగుతున్నారు. మార్గదర్శకాలు సరిగా లేవని, అందరు రైతులకు అందలేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్దమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి. సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కానీ విపక్షమంటే విమర్శించడం అన్న పద్దతిలో బిఆర్‌ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. అయినా రేవంత్ రెడ్డి మాత్రం..



రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసారు. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డులను జారీ చేస్తున్నారు. మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని చెప్పాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. రుణమాఫీ చేయలేని బీఆర్‌ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి అన్యాయం జరగనివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీ అమలుతో సమర్థత చాటుకున్నారు. అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రి వర్గం నిరంతరం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాలకు ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోంది.

## కౌలు రైతులపై వివక్ష

- హక్కుల కోసం రైతుల ఆందోళన



**ఏలూరు,జూలై18:** వ్యవసాయం గిట్టుబాటుకాక, ప్రైవేటు అప్పులతో రుణగ్రస్తులై విధిలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న కౌల్దార్లను అసలు రైతులుగానే గుర్తించట్లేదు. పంటల ఉత్పత్తిలో, ఏపీలో 16 లక్షల మంది కౌలు రైతులుంటారని ప్రభుత్వమే లెక్కలేసింది. 20 లక్షలకు పైమాటేనని రైతుసంఘాలు చెబుతున్నాయి. కౌలు రైతులకు సంస్థాగత పరపతి కల్పించే విషయంలో ప్రభుత్వాల వైఫల్యం ఆనవాయితీగా వస్తుండగా కౌలు రైతులకు బ్యాంక్ రుణాలని ప్రతి ఏటా చెబుతున్నా అమలు కావడం లేదన్నారు. వ్యవసాయంలో మార్కెట్ శక్తుల ఆధిపత్యం పెరగడం, భూసంస్కరణలు జరగకపోవడం వలన ఏపీలో కౌలు రైతుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. అంచనా వేసిన మేరకైనా సర్కారు కౌలు రైతులను గుర్తించి బ్యాంకు రుణాలిప్పించిందా అంటే అదీ లేదు. కౌలు రైతులు తమ హక్కుల కోసం దశాబ్దాల తరబడి పోరాడుతున్నారు. తమకు కనీసం సంస్థాగత పరపతి, ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని కోరుతున్నారు. ప్రభుత్వాల చిన్నచూపునకు బ్యాంకుల సహాయ నిరాకరణ తోడవడంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు పడుతున్న అగచాట్లు పడుతున్నారని కౌలురైతుల సంఘం నాయకుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని చట్టాలు తీసుకుని వచ్చినా తమకు అండగా ఉండడం లేదన్నారు. రైతుల స్థితిగతులపై అధ్యయనం చేసిన జయతిఘోష్, కోనేరు రంగారావు కమిటీలు కౌల్దార్లకు బ్యాంక్ రుణాలిప్పించాలని సిఫారసు చేసినా పెద్దగా ఫలితం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కౌల్దార్లకు రుణ అర్హత కార్డు జారీకి చట్టం తెచ్చింది. భూయజమానితో సంబంధం లేకుండా రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. నేటికీ గ్రామాల్లో భూస్వాములు, పెత్తందార్ల ఆధిపత్యం కొనసాగుతున్నందున కౌల్దార్లుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేదలకు కార్డులు రావట్లేదన్నారు. బ్యాంకులు కౌలు రైతుల రుణాలే ఎన్‌పిఏలుగా పేర్కొంటే ప్రభుత్వం కూడా దానిని అంగీకరించడం సరికాదని శ్రీనివాస్ అన్నారు. రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెట్టింది. వడ్డీ మాఫీ, వడ్డీ రాయితీ పథకాల గురించి చెప్పనవసరం లేదు. ఎల్‌ఇసి లేని వారికి సాగు ధృవీకరణ పత్రాలన్నా పెద్దగా ఉపయోగం లేదు.

## నిమిష ప్రియ కేసులో యెమెన్‌కు వెళతాం

- అనుమతి ఇవ్వాలని సుప్రీంకు మొర
- కేంద్రం వద్దకే వెళ్లాలని సుప్రీం సూచన

**న్యూఢిల్లీ,జూలై18:** యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇది అత్యంత సున్నితమైన వ్యవహారమని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు. తమవంతుగా ఉరిశిక్షను తప్పించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ కేసులో బాధిత కుటుంబంతో మాట్లాడేందుకు తాము యెమెన్‌కు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని నిమిష తరఫున బృందం సుప్రీంకోర్టును కోరింది. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. అందుకోసం కేంద్ర ప్రభుత్వం వద్దకే వెళ్లాలని సూచించింది. నిమిష ప్రియ కేసుపై తాజాగా అత్యున్నత న్యాయస్థానం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా ఆమెకు మరణశిక్ష అమలును యెమెన్ తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని కేంద్రం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో తమవైపు నుంచి చర్యలు కొనసాగుతున్నాయని కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఆమె క్షేమంగా స్వదేశానికి తిరిగి రావాలని ప్రభుత్వం కోరుకుంటు-న్నట్లు- తెలిపారు. ప్రభుత్వం స్పందనపై ధర్మాసనం సంతృప్తి వ్యక్తం చేసింది. నిమిష ప్రియ కేసులో కేంద్రం సాధ్యమైన ప్రయత్నాలు చేస్తోందని తెలిపింది. విచారణ సందర్భంగా నిమిష ప్రియ తరఫున న్యాయవాదుల బృందం కోర్టుకు ఓ అభ్యర్థన చేసింది. ఈ కేసులో బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపేందుకు వీలుగా యెమెన్ వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వాలని కోరింది. దీనిపై స్పందించిన ధర్మాసనం.. ప్రస్తుతం ఆ దేశానికి వెళ్లకుండా ప్రయాణ ఆంక్షలు ఉన్నందున దీనిపై కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇందుకోసం ప్రభుత్వం వద్ద అభ్యర్థన చేసుకునేలా పిటిషనర్లకు అనుమతి కల్పించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను





ఆగస్టు 14వ తేదీకి వాయిదా వేసింది. యెమెన్ దేశస్థుడి హత్య కేసులో నిమిష ప్రియకు జులై 16న మరణశిక్ష అమలు చేయాల్సిఉండగా.. చివరి నిమిషంలో అక్కడి ప్రభుత్వం దీన్ని వాయిదా వేసింది. బ్లడ్ మనీపై బాధిత కుటుంబంతో చర్చలు జరిపేందుకు మరింత సమయం ఇవ్వాలని భారత ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఆ దేశం సానుకూలంగా స్పందించింది. అయితే, ఈ బ్లడ్ మనీకి తాము ఎన్నటికీ అంగీకరించబోమని బాధిత కుటుంబం చెబుతోంది. మరణించిన వ్యక్తి సోదరుడు ఈ విషయంలో శిక్ష అమలు కావాలని గట్టిగా కోరుకుంటున్నాడు. బ్లడ్‌మనీని అంగీకరించబోమని ఖరాఖండిగా చెప్పాడు. దీంతో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. దీంతో ఈ కేసు ఎలా ముగుస్తుందోన్న ఉత్కంఠ నెలకొంది.

# పంత్ మాంచెస్టర్ టెస్ట్ ఆడతాడా

**• ఫిట్‌నెస్ పై నెలకొన్న సందిగ్ధత**



లార్డ్స్ టెస్ట్‌లో 22 పరుగుల తేడాతో ఓడిపోయిన తర్వాత, భారత జట్టుకు మరో ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, జట్టు స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ వేలికి గాయం. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్ట్ సందర్భంగా జస్ప్రీత్ బుమ్రా వేసిన బౌన్సర్ పంత్ వేలికి తగిలింది, దీని కారణంగా అతను మొత్తం మ్యాచ్‌లో వికెట్ కీపింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు అతని ఫిట్‌నెస్ గురించి సందిగ్ధత నెలకొంది. టీమ్ ఇండియా సహాయక కోచ్, రయాన్ టెన్ డోషెట్ గురువారం నాడు పంత్ ఫిట్‌నెస్ గురించి అప్‌డేట్ ఇచ్చారు. మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు పంత్ నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తాడని, అయితే అతని వికెట్ కీపింగ్ పరిస్థితి ఇంకా స్పష్టంగా లేదని ఆయన స్పష్టం చేశారు. టెన్ డోషెట్ మాట్లాడుతూ, "రిషబ్ లార్డ్స్ టెస్ట్‌లో వేలికి గాయంతో రెండు ఇన్నింగ్స్‌లలోనూ బ్యాటింగ్ చేశాడు. ఇప్పుడు అతని వేలి గాయం కాస్త తగ్గింది. మునుపటి కంటే మెరుగ్గా ఉంది. అతను మాంచెస్టర్‌లో అందుబాటులో ఉంటాడని మేము ఆశిస్తున్నాము. బ్యాట్స్‌మెన్‌గా అతని ఆడటం దాదాపు ఖాయం, కానీ కీపింగ్ గురించి తుది నిర్ణయం త్వరలో తీసుకుంటాం." అని అన్నారు. లార్డ్స్ టెస్ట్‌లో గాయపడిన రిషబ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేశాడు, దీనివల్ల భారతదేశం ప్లేయింగ్ 11లో సమతుల్యత దెబ్బతింది. జట్టు నిర్వహణ ఇప్పుడు అలాంటి పరిస్థితులను మళ్లీ కోరుకోవడం లేదు. అందుకే పంత్ వికెట్ కీపింగ్ విషయంలో ఎటువంటి రిస్క్ తీసుకోకూడదని భావిస్తున్నారు. టెన్ డోషెట్ మాట్లాడుతూ, "కీపింగ్ అతనే చేయాలని అనుకుంటున్నాం. మ్యాచ్ మధ్యలో జట్టు మళ్లీ కీపర్‌ను మార్చాలని మేము కోరుకోవడం లేదు. అందుకే మేము జాగ్రత్తగా ఉంటున్నాం." అని అన్నారు. ఇప్పుడు ఉన్న సమాచారం ప్రకారం, రిషబ్ పంత్ తన గాయంతో ఎటువంటి ప్రాక్టీస్ చేయలేదు. వేలికి విశ్రాంతి ఇవ్వడం మంచిదని భావించాడు. మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు పూర్తిగా ఫిట్‌గా ఉండటమే దీని లక్ష్యం. అతను ఫిట్‌గా ఉంటే, మాంచెస్టర్ టెస్ట్‌లో ఆడతాడు. రెండు పాత్రలను(కీపింగ్, బ్యాటింగ్) పోషించవచ్చు. ప్రస్తుతం భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-2తో వెనుకబడి ఉంది. అటువంటి పరిస్థితిలో, పంత్ ఉండటం జట్టుకు నిర్ణయాత్మకంగా మారవచ్చు, అది బ్యాట్‌తో పరుగులు సాధించడం లేదా స్టంప్స్ వెనుక అద్భుతాలు చేయడం. మాంచెస్టర్ టెస్ట్ ప్లేయింగ్ 11లో పంత్ పేరు దాదాపు ఖాయమని భావిస్తున్నారు, కానీ అతను వికెట్ కీపింగ్ కూడా చేస్తాడా, లేదా జట్టు మరే ఇతర ప్రత్యామ్నాయంతో బరిలోకి దిగుతుందా తుది ఫిట్‌నెస్ పరీక్ష తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకుంటారు. భారత జట్టు ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డాడు. సాయి సుదర్శన్ బంతిని అర్ష్‌దీప్ వైపు ఆడాడు, ఆపడానికి ప్రయత్నిస్తుండగా అతని ఎడమ చేతికి గాయమైంది. టీమ్ ఇండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ అర్ష్‌దీప్ గాయాన్ని ధృవీకరించాడు. డ్యాచ్ మాట్లాడుతూ, 'బౌలింగ్ చేస్తున్నప్పుడు బంతి అతని(అర్ష్‌దీప్) చేతికి తగిలింది. బంతిని ఆపడానికి ప్రయత్నిస్తుండగా అర్ష్‌దీప్ చేయికి గాయపడింది' అని అన్నారు. అసిస్టెంట్ కోచ్ ఇంకా మాట్లాడుతూ, 'గాయం ఎంత పెద్దతో చూడాలి. వైద్య బృందం అతన్ని డాక్టర్ వద్దకు తీసుకెళ్లింది, అతనికి కుట్లు అవసరమా లేదా అని చూద్దాం. రాబోయే కొన్ని రోజులు మన తదుపరి ప్రణాళికకు ముఖ్యమైనవి కానున్నాయి'. అన్నారు.

# నితీశ్ కుమార్ రెడ్డికి కెప్టెన్‌గా ప్రమోషన్



ఇంగ్లాండ్ పర్యటనలో టీమ్ఇండియా స్టార్ ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి ఆకట్టుకుంటున్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో బ్యాటింగ్‌లో నితీశ్ రెడ్డి నుంచి ఆశించిన స్థాయిలో ఇన్నింగ్స్ రాకపోయినా, బౌలింగ్‌లో మాత్రం అదరగొడుతున్నాడు. జట్టుకు అవసరమైనప్పుడు వికెట్ పడగొట్టి బ్రేక్ ఇస్తున్నాడు. ఈ క్రమంలో మాంచెస్టర్ టెస్టులోనూ నితీశ్ జట్టులో ఉండడం ఖాయంగా కనిపిస్తుంది. ఇదిలా ఉండగా, నితీశ్‌కు మరో అద్భుతమైన అవకాశం వచ్చింది. అతడు తాజాగా కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇక నితీశ్ కూడా కెప్టెన్‌గా జట్టును ముందుకు నడిపించనున్నాడు. మరి నితీశ్ కెప్టెన్‌గా ఎలా ఎంపికయ్యాడు. రీసెంట్‌గా అతడిని భీమవరం బుల్స్ జట్టు కొనుగోలు చేసింది. అంతేకాకుండా తననే జట్టుకు సారిథిగా నియమించింది. ఇకపై ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో భీమవరం కెప్టెన్‌గా నితీశ్ రెడ్డి మనకు కనిపించనున్నాడు. ఈ నేపథ్యంలోనే అతడు ఓ అరుదైన ఘనత సాధించాడు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్న రెండో అతిపిన్న వయస్కుడిగా నిలవనున్నాడు. ప్రస్తుతం నితీశ్ వయసు 22 సంవత్సరాలు. నితీశ్ కంటే ముందు షేక్ రషీద్ ఈ లీగ్‌లో అతి పిన్న వయస్కుడైన కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. అతడు 19 సంవత్సరాల వయసులో ఆంధ్ర లీగ్‌లో కెప్టెన్ అయ్యాడు. అయితే ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో మొత్తం 7 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో భీమవరం బుల్స్, అమరావతి రాయల్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ, కాకినాడ కింగ్స్, తుంగభద్ర వారియర్స్, వైజాగ్ లయన్స్, విజయవాడ సన్‌షైనర్స్ ఉన్నాయి. ఈ టోర్నమెంట్ ఆగస్టు 8, 2025న ప్రారంభమవుతుంది. ఈ మొత్తం టోర్నమెంట్ దాదాపు 2 వారాల పాటు కొనసాగుతుంది. ఆగస్టు 24న జరగనున్న ఫైనల్‌తో 2025న ఎడిషన్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ముగుస్తుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లన్నీ విశాఖపట్నంలోని వై.ఎస్. రాజశేఖర రెడ్డి క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతాయి. ఇది 2022లో ప్రారంభమైంది. ఇప్పటివరకు మూడు విజయవంతమైన ఎడిషన్‌లను పూర్తి చేసింది. ఈ మూడు ఎడిషన్‌లలో, కోస్టల్ రైడర్స్, రాయలసీమ కింగ్స్, వైజాగ్ వారియర్స్ టైటిల్‌ను గెలుచుకున్నాయి.



# బుమ్రా ఆడినప్పుడే భారత్ ఎక్కువ మ్యాచ్‌ల్లో ఓడిపోయింది!

**ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్**



ఇంగ్లాండ్ పర్యటనలో మూడు మ్యాచ్‌ల తర్వాత ఆతిథ్య జట్టు 2-1తో లీడ్‌లో కొనసాగుతోంది. ఇక భారత్- ఇంగ్లాండ్ మధ్య జూలై 23న నాలగో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియం వేదిక కానుంది. ఇందులో నెగ్గి సిరీస్‌ను సమం చేయాలని భారత్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా జట్టు కూర్పుపై అందరి దృష్టి నెలకొంది. అయితే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వర్క్ లోడ్ కారణంగా ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లే ఆడుతాడని మేనేజ్‌మెంట్ ఇప్పటికే చెప్పింది. చెప్పినట్లే తొలి మ్యాచ్‌లో ఆడిన బుమ్రా, రెండో టెస్టులో బెంచ్‌కు పరిమితమయ్యాడు. ఇక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో మళ్లీ బరిలోకి దిగాడు. ఇక మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో బుమ్రా ఏదైనా ఒకే మ్యాచ్‌లో ఆడే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం వెనుకంజలో ఉన్న టీమ్ఇండియా సిరీస్ నెగ్గాలంటే తదుపరి రెండు టెస్టుల్లోనూ విజయం సాధించాల్సిందే. ఈ లెక్కన బుమ్రా తదుపరి రెండింట్లో ఏ టెస్టులో ఆడాతాడని ఆసక్తి నెలకొంది. అయితే ఇలాంటి పరిస్థితుల్లో బుమ్రా విషయంలో టీమ్ఇండియా తమ ప్లాన్ మార్చుకోవాలని ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్ అన్నాడు. ఈ సిరీస్‌లో బుమ్రా మూడు మ్యాచ్‌లే ఆడతాడని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశాడు. అయితే ఈ సిరీస్‌లో ఇప్పటివరకు బుమ్రా ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ భారత్ ఓడిందని, ఎడ్జ్ బాస్టన్‌లో విజ యం సాధించిన టెస్టులో అతడు ఆడలేదని పేర్కొన్నా డు. "బుమ్రా ఐదింట్లో మూడు టెస్టులే ఆడతాడని గంభీర్ చెప్పాడు. అంటే వాళ్లకు అతడి విషయంలో ఓ ఛాయిస్ ఉంది. బుమ్రా ఇప్పటికే రెండు మ్యాచ్‌లు ఆడాడు. ఇంకా ఈ సిరీస్‌లో రెండు టెస్టులు ఆడాల్సి ఉంది. గంభీర్ చెప్పినట్లు బుమ్రా నాలుగో మ్యాచ్‌లో ఆడి, ఒకవేళ ఇందులో టీమ్ఇండియా నెగ్గితే సిరీస్ 2-2తో సమం అవుతుంది. అప్పుడు బుమ్రాను ఐదో టెస్టులోనూ ఆడించాలనుకుంటారు""కానీ భారత్ ఓడిపోతే సిరీస్ 3-1గా మారుతుంది. అప్పుడు ఆఖరి మ్యాచ్‌లో బుమ్రా ఆడడు. అయితే ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే బుమ్రా ఆడనప్పటి కంటే అతడు ఆడినప్పుడే టీమ్ఇండియా ఎక్కుగా ఓడిపోతుంది. అయినా అతడు ప్రపంచంలో అత్యుత్తమ బౌలర్. కానీ, అతడి బౌలింగ్ యాక్షన్ ఇబ్బందిగా ఉంటుంది" అని లాయిడ్ అన్నాడు. కాగా, ఈ సిరీస్‌లో బుమ్రా రెండు మ్యాచ్‌ల్లో 12 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండుసార్లు 5 వికెట్ల ప్రదర్శన చేశాడు. అయిచతే దరదృష్టవశాత్తు టీమ్ఇండియా ఈ టెస్టుల్లోనూ ఓటమి పాలైంది. దీంతో బుమ్రా తదుపరి రెండింట్లో ఏ మ్యాచ్‌లో ఆడతాడని ఆసక్తి నెలకొంది. ఇక 2018లో బుమ్రా టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. ఇప్పటిదాకా 47 టెస్టుల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. అయితే అందులో భారత్ 20 మ్యాచ్‌ల్లోనే నెగ్గింది. 23 టెస్టుల్లో ఓడింది. ఇక బుమ్రా డెబ్యూ తర్వాత అతడు లేకుండా టీమ్ఇండియా 27 మ్యాచ్‌లు అడితే అందులో 19 నెగ్గింది.

# మాంచెస్టర్ టెస్ట్ నుంచి పంత్‌ను తప్పించండి

**• మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు**



భారత్ - ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరగనున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌కు ముందు భారత వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ గాయంపై మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు చేశారు. పంత్ లార్డ్స్ టెస్ట్ సందర్భంగా వికెట్ కీపింగ్ చేస్తున్నప్పుడు వేలికి గాయమైంది. ఈ గాయంతోనే అతను రెండు ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్ చేసినప్పటికీ, కీపింగ్ బాధ్యతలను ధ్రువ్ జురెల్ నిర్వర్తించాడు. ఈ నేపథ్యంలో, మాంచెస్టర్ టెస్ట్‌లో పంత్‌ను ప్రత్యేక బ్యాట్స్‌మెన్‌గా ఆడించాలా వద్దా అనే విషయంపై చర్చ జరుగుతోంది. ఈ విషయంపై రవిశాస్త్రి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "పంత్ కీపింగ్ చేయలేకపోతే, అతను ప్రత్యేక బ్యాట్స్‌మెన్‌గా ఆడకూడదు. ఎందుకంటే అతను ఫీల్డింగ్ చేయాల్సి వస్తుంది. ఒకవేళ అతను ఫీల్డింగ్ చేస్తే, అది గాయాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది" అని శాస్త్రి ఐసీసీ రివ్యూలో పేర్కొన్నారు. "కీపింగ్ గ్లవ్స్‌తో కొంత రక్షణ ఉంటుంది. కానీ గ్లవ్స్ లేకుండా, గాయమైన వేలికి బంతి తగిలితే అది మరింత హానికరం అవుతుంది. అది గాయాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది" అని అన్నారు. గాయం తీవ్రతను అంచనా వేయడం ముఖ్యం అని శాస్త్రి నొక్కి చెప్పారు. "అది పగులు లేదా ఫ్రాక్చర్ అయితే, అతను విశ్రాంతి తీసుకుని ఓవల్ టెస్ట్ నాటికి పూర్తి ఫిట్‌నెస్‌తో తిరిగి రావాలి. అతనికి ఇప్పుడు సబ్‌స్టిట్యూట్ లభించదు. అతను గాయపడ్డాడని వారికి తెలుస్తుంది.

# ఇషాన్ కిషన్‌కు సన్‌రైజర్స్ గుడ్ బై



ఐపీఎల్ 2025 సీజన్‌లో తీవ్రంగా నిరాశపర్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్ అప్‌కమింగ్ సీజన్‌పై ఫోకస్ పెట్టింది. టైటిలే లక్ష్యంగా జట్టును తయారు చేస్తోంది. ఇప్పటికే కొత్త బౌలింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ పేసర్ వరుణ్ ఆరోన్‌ను నియమించింది. జట్టు ప్రక్షాళనపై కూడా ఫోకస్ పెట్టింది. జట్టులో కొనసాగించే ఆటగాళ్లతో పాటు రిలీజ్ చేసే ఆటగాళ్ల జాబితాను రూపొందిస్తోంది. రిటెన్షన్ ప్రక్రియకు ముందే ట్రేడింగ్ విండో ద్వారా ఆటగాళ్లను మార్చుకునే వెసులు బాటు కూడా పరిశీలిస్తోంది. ట్రేడింగ్ విండో ద్వారా కోల్‌కతా నైట్‌రైడర్స్ స్టార్ బ్యాటర్ వెంకటేష్ అయ్యర్‌ను జట్టులోకి తెచ్చుకోవాలని సన్‌రైజర్స్ భావిస్తున్నట్లు జాతీయ మీడియాలో పలు కథనాలు వచ్చాయి. వెంకటేష్ అయ్యర్‌కు బదులు ఇషాన్ కిషన్‌ను ఇచ్చేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరోవైపు వెంకటేశ్ అయ్యర్‌ను వదులుకునేందుకు కేకేఆర్ ట్రేడింగ్ విండో ఓపెన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో వెంకటేశ్ అయ్యర్‌ను కేకేఆర్.. రూ. 23.75 కోట్ల భారీ దరకు కొనుగోలు చేసింది. కానీ అతను దారుణంగా విఫలమయ్యాడు. 20 పరుగుల సగటుతో 142 పరుగులు మాత్రమే చేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ 354 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ ఉంది. అయితే చాలా మ్యాచ్‌ల్లో ఇషాన్ కిషన్ విఫలమయ్యాడు. అతని వైఫల్యం సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయవకాశాలను ప్రభావితం చేసింది. క్యాష్ డీల్ ద్వారా వెంకటేష్ అయ్యర్ తీసుకోవడానికి సన్‌రైజర్స్ ప్రయత్నం చేయవచ్చని కూడా ప్రచారం జరుగుతోంది. ట్రేడింగ్ ద్వారా సంజూ శాంసన్ తీసుకోవాలని సీఎస్‌కే ప్రయత్నిస్తున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. రిషభ్ పంత్ కోసం ఢిల్లీ ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ కథనాలపై సంబంధిత ఫ్రాంచైజీలు ఇప్పటి వరకు ఎలాంటి కామెంట్ చేయలేదు. ఆటగాళ్లను ఒక జట్టు నుంచి మరో జట్టుకు పరస్పర అంగీకారంతో మార్చుకోవడాన్ని ట్రేడింగ్ అంటారు. ఐపీఎల్‌లో ట్రేడింగ్ రెండు దశల్లో జరుగుతుంది. తొలి దశ.. ఐపీఎల్ సీజన్ ముగిసిన ఏడు రోజుల తర్వాత ట్రేడింగ్ విండో ఓపెన్ అవుతుంది. తదుపరి సీజన్ కోసం వేలం నిర్వహించే వారం రోజుల ముందుకు వరకు ఇది కొనసాగుతోంది. ఈ సమయంలో ఫ్రాంచైజీలు.. ఆటగాళ్ల కోసం సంప్రదింపులు జరుపుకోవచ్చు. రెండో దశ.. ఐపీఎల్ వేలం ముగిసిన మరుసటి రోజు ఓపెన్ అవుతుంది. తదుపరి ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి 30 రోజుల ముందు వరకు కొనసాగుతోంది. ఆల్-క్యాష్ డీల్స్ : ఒక జట్టు కావాల్సిన ఆటగాడి కోసం అతని పాత జట్టుకు డబ్బు చెల్లిస్తుంది. గతంలో హార్దిక్ పాండ్యా(గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబైకి), కామెరూన్ గ్రీన్(ముంబై ఇండియన్స్ నుంచి ఆర్‌సీబీ) వంటి ఆటగాళ్ల ట్రేడ్‌లు ఈ విధంగానే జరిగాయి. ప్లేయర్ స్వాప్స్: రెండు జట్లు ఆటగాళ్లను ఒకరికొకరు మార్చుకుంటాయి. దేవదత్ పడిక్కల్, ఆవేశ్ ఖాన్ ఇలానే ఒక జట్టు నుంచి మరొక జట్టుకు మారారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం





# సాయిపల్లవిని సీతగా తీసుకుంది అందుకే!


భారతీయ సినీ పరిశ్రమలో క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తున్న విషయం తెలిసిందే. అలాగే రావణుడి పాత్రలో యశ్ నటిస్తుంటే.. హనుమంతుడిగా సన్నీ డియోల్ కనిపించనున్నారు. ఇక, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఎప్పటికప్పుడు మేకర్స్ పంచుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా కీలక పాత్రలు పోషించిన రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవిని తీసుకోవడం వెనుక ఉన్న కారణాన్ని మేకర్స్ వెల్లడించారు. రాముడిగా రణ్‌బీర్‌ను తీసుకోవడానికి కారణం ఆయన గొప్పగా నటించే నైపుణ్యం, ప్రశాంతమైన వ్యక్తిత్వం అని తెలిపారు. అలాగే సీతా దేవిగా సాయిపల్లవిని తీసుకోవడానికి కారణం ఆమె గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండటం, అందం కోసం సర్జరీలు చేయించుకోకపోవడం అని మేకర్స్ పేర్కొన్నారు. కృత్రిమం కన్నా సహజ అందమే బాగుంటుందనే సందేశం ఇచ్చినట్లు ఉంటుందని టీమ్ రామాయణ తెలిపింది. ఇక, ఇప్పటికే విడుదలైన మూవీ గ్లింప్స్ రామాయణపై అంచనాలను భారీగా పెంచేసింది. ఈ చిత్రం రెండు భాగాలుగా రానున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మొదటి పార్ట్ 2026 దీపావళికి విడుదల కానుంది. అలాగే రెండో పార్ట్ 2027 దీపావళికి వస్తుందని ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు.




# అందుకే సినిమాలకు 13 ఏళ్లు దూరం: జెనీలియా

హీరోయిన్ జెనీలియాకు సినీ ఇండస్ట్రీలో ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తక్కువ టైమ్ లో ఫుల్ పాపులారిటీ సొంతం చేసుకున్న బ్యూటీ.. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో అనేక హిట్ చిత్రాల్లో సందడి చేశారు. బాలీవుడ్ లో కూడా సూపర్ హిట్ చిత్రాల్లో యాక్ట్ చేశారు అమ్మడు. కెరీర్ పీక్స్ లో ఉన్న టైమ్ లో బీటౌన్ హీరో రితేశ్ దేశ్ ముఖ్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న జెనీలియా.. ఆ తర్వాత పూర్తిగా సినిమాలకు దూరమయ్యారు. ఇప్పుడిప్పుడే 13 ఏళ్ల తర్వాత సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారు. రీసెంట్ గా ఆమె బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ యాక్ట్ చేసిన సితారే జమీన్ పర్ సినిమాలో కనిపించి సందడి చేశారు. జూన్ 20వ తేదీన రిలీజ్ అయిన ఆ సినిమా మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇప్పుడు లాంగ్ గ్యాప్ తర్వాత జూనియర్ మూవీతో తెలుగు ప్రేక్షకులను పలకరించబోతున్నారు. వ్యాపారవేత్త గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి హీరోగా డెబ్యూ మూవీతో సందడి చేయనున్న ఆ సినిమాలో జెనీలియా కీలక పాత్ర పోషించారు. నేడు ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రాగా.. తాను ఇన్నేళ్ల పాటు ఇండస్ట్రీకి ఎందుకు దూరంగా ఉన్నాననో తెలిపారు జెనీలియా. పిల్లలు, భర్తతో బిజీగా ఉండటం వల్ల మూవీస్ లో నటించలేదని చెప్పిన ఆమె.. మీ (సుమ) లాగా తనకు బ్యాలెన్స్ చేయడం రాదని నవ్వుతూ అన్నారు. తాను ఈ గ్యాప్ లో ప్రొడ్యూసర్ గా మారానని వెల్లడించారు. ఓ ఫుడ్ కంపెనీ కూడా స్టార్ట్ చేశానని, డిఫరెంట్ లైఫ్ అని తెలిపారు జెనీలియా. "జూనియర్ లో నాది ముఖ్యపాత్ర కాబట్టి ఆ సినిమాలో నటించాను. యాక్టర్ గా కష్టపడాలని ఉంటుంది. కానీ ఛాన్స్ రావాలి కదా. అప్పుడే ప్రూవ్ చేసుకుంటాం. ఇప్పుడు నాకు ఆఫర్ చేశారు. నేను అందుకే 100 శాతం కష్టపడ్డా. కష్టపడాలి కూడా" అని చెప్పారు. ఆ తర్వాత తన బొమ్మరిల్లు మూవీ కోసం మాట్లాడారు. ఆ సినిమా ఆడియో రిలీజ్ ఈవెంట్ లోని పిక్ ను హోస్ట్ చూపించగా.. తాను బొమ్మరిల్లు సీక్వెల్ కోసం రెడీ అని తెలిపారు. బొమ్మరిల్లు రీ రిలీజ్ కు ఇక్కడ లేనని అన్నారు. కానీ తెలుసని అన్నారు. అయితే జూనియర్ సినిమాలో తనది స్పెషల్ రోల్ అని చెప్పారు. అందులో నటించడం అదృష్టమని వెల్లడించారు.

# పక్కా ప్లాన్ తో చరణ్..



టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్.. రీసెంట్ గా గేమ్ ఛేంజర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. పొలిటికల్ యాక్షన్ జోనర్ లో కోలీవుడ్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు గ్రాండ్ గా నిర్మించారు. సంక్రాంతి కానుకగా థియేటర్స్ లో మూవీ విడుదలైంది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఆ సినిమా డిజాస్టర్ గా మారింది. ఆర్ఆర్ఆర్ తర్వాత సోలోగా చరణ్ నటించిన మూవీ కావడంతో అంతా మంచి హోప్స్ పెట్టుకున్నారు. కానీ సీన్ రివర్స్ అయింది. రామ్ చరణ్ ఫ్యాన్స్ తీవ్రంగా ఫీలయ్యారు. తమ హీరో మూడు సంవత్సరాల టైమ్ వేస్ట్ అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ దాన్ని మర్చిపోయి ఇప్పుడు వరుస సినిమాలతో వచ్చి.. తమ ఫేవరెట్ హీరో మంచి హిట్స్ అందుకోవాలని అంతా ఆశిస్తున్నారు. అదే సమయంలో చరణ్ కూడా పక్కా ప్లాన్ తో మందుకెళ్తున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. శరవేగంగా సినిమాలు కంప్లీట్ చేసి.. థియేటర్స్ లో సందడి చేసేలా సిద్ధమవుతున్నారని సమాచారం. అయితే ఇప్పుడు చరణ్.. పెద్ది మూవీలో యాక్ట్ చేస్తున్నారు. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమా షూటింగ్ ఇప్పుడు జెట్ స్పీడ్ లో జరుగుతోంది. స్పోర్ట్స్ కమ్ రూరల్ డ్రామాగా రూపొందుతున్న పెద్ది మూవీకి సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే మంచి రెస్పాన్స్ అందుకుంది. వచ్చే ఏడాది మార్చి 27వ తేదీన సినిమాను రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ కొద్ది నెలల క్రితం అనౌన్స్ చేశారు. అయితే ఆ మూవీ షూటింగ్ ను 2025 చివరికల్లా కంప్లీట్ చేయాలని చరణ్ గట్టిగా ఫిక్స్ అయ్యారని తెలుస్తోంది. రిలీజ్ డేట్ విషయంలో ఎలాంటి వాయిదా పడకుండా చూడాలని ఇప్పటికే మేకర్స్ కు చెప్పినట్లు సమాచారం. పెద్ది షూటింగ్ కంప్లీట్ చేసిన వెంటనే సుకుమార్ సినిమాను మొదలు పెట్టనున్నారు. సుకుమార్ ప్రస్తుతం స్క్రిప్ట్ సహా ఇతర ఫార్మాలిటీలపై పని చేస్తున్నారు. వచ్చే ఏడాది ప్రారంభంలో సుకుమార్- చరణ్ సినిమా చిత్రీకరణ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. అలా ఎటువంటి మార్పు లేకుండా ప్రణాళికలను మార్చుకోకుండా, తన షెడ్యూల్ కు కట్టుబడి ఉండాలని చరణ్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.



# ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విజయ్ దేవరకొండ

యూత్ లో మంచి క్రేజ్ ఉన్న యంగ్ హీరో విజయ్ దేవరకొండ ఆసుపత్రిపాలయ్యారు. ఆయన డెంగీ జ్వరంతో బాధపడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. విజయ్ కు సంబంధించిన సమాచారం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో, ఆయన అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. విజయ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. విజయ్ దేవరకొండ సినిమాల విషయానికి వస్తే... ఆయన తాజా చిత్రం 'కింగ్ డమ్' ఈ నెల 31న విడుదల కాబోతోంది. ఈ సినిమాలో ఆయన సరసన భాగ్యశ్రీ బోర్సే నటించగా... సత్యదేవ్ కీలక పాత్రను పోషించారు. మరోవైపు, బాలీవుడ్ లో రణవీర్ సింగ్ నటిస్తున్న 'డాన్ 3' సినిమాలో విలన్ పాత్ర కోసం విజయ్ ను చిత్ర నిర్మాతలు సంప్రదించారు. అయితే, ఈ ఆఫర్ కు విజయ్ ఓకే చెప్పారా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది.

# 'విశ్వంభర' స్టోరీ లైన్ ఇదే: దర్శకుడు వశిష్ఠ

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, బింబిసారా ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'. ఈ సినిమా స్టోరీపై ఇప్పటికే ఎన్నోసార్లు రూమర్స్ హల్‌చల్ చేశాయి. అయితే, తాజాగా వాటికి చెక్ పెడుతూ దర్శకుడు వశిష్ఠ దీని స్టోరీ లైన్ ఏంటో చెప్పేశారు. వశిష్ఠ మాట్లాడుతూ... "మనకు మొత్తం 14 లోకాలు ఉన్నాయి. పైన 7, కింద 7 ఉంటాయి. ఇప్పటివరకూ ఈ 14 లోకాలను ఎవరికి తోచిన విధంగా వాళ్లు చూపించారు. యమలోకం, స్వర్గ, పాతాళలోకం %ా% ఇలా అన్నిటినీ చూశాం. విశ్వంభరలో నేను వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకాన్ని ఇందులో చూపించా. ఈ 14 లోకాలకు అదే బేస్. హీరో డైరెక్ట్‌గా ఆ లోకానికి ఎలా వెళతాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు?" అనేదే ఈ సినిమా స్టోరీ అని దర్శకుడు వివరించారు. ఇక, వాస్తవ ప్రపంచాన్ని తలపించేలా సెట్స్ వేసినట్లు గతంలోనే దర్శకుడు ఓ సందర్భంలో చెప్పారు. ఇప్పుడు స్టోరీ లైన్ కూడా చెప్పేశారు. దీంతో ఈ సినిమా విడుదల కోసం మెగా ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రేమికులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ప్రపంచంలోనే టాప్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు దీనికోసం పనిచేస్తున్నాయని సమాచారం. ఇందులో భాగంగానే ప్రపంచస్థాయి విజువల్ ఎఫెక్ట్స్ అందించాలన్న తపనతో పనిచేస్తున్నట్లు వశిష్ఠ ఇప్పటికే వెల్లడించారు. వీఎఫ్ఎక్స్ సాయంతో సరికొత్త ప్రపంచాన్ని వెండితెరపై ఆవిష్కరించామని, చిరును ఇప్పటివరకూ చూడని పాత్రలో చూస్తారని ఆయన అన్నారు.



# అక్షయ్ కుమార్ ఉదారత.. 650 మంది స్టంట్‌మ్యాన్‌లకు ఇన్సూరెన్స్

ఈ నెల 13న దర్శకుడు పా. రంజిత్ తెరకెక్కిస్తున్న 'వేట్టువం' సినిమా సెట్‌లో స్టంట్‌మ్యాన్ ఎస్ఎం రాజు ప్రమాదవశాత్తూ మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ విషాదకర ఘటన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న స్టంట్‌మ్యాన్‌లు, స్టంట్‌వుమెన్‌ల భద్రతా సమస్యలను బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్ ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇండియాలో ఉన్న సుమారు 650 మంది స్టంట్‌మ్యాన్‌లు, స్టంట్‌వుమెన్‌లకు ఇన్సూరెన్స్ చేయించారు. దీంతో అక్షయ్ మంచి మనసు పట్ల ప్రశంసలు కురుస్తున్నాయి.
సినిమా సెట్‌లో రాజు విషాద మరణంతో ఆందోళన చెందిన అక్షయ్ కుమార్ వందలాది మంది సిబ్బందికి ఇలా ఆరోగ్య, ప్రమాద కవరేజీని అందించారు. 'ఓఎంజీ 2', 'ధడక్ 2', 'జిగ్రా'చిత్రాలకు పనిచేసిన ఒక అనుభవజ్ఞుడైన స్టంట్ ప్రొఫెషనల్ అక్షయ్ ఉదారతకు కృతజ్ఞతలు తెలిపారు. హిందూస్తాన్ టైమ్స్‌తో ఆయన మాట్లాడుతూ, "అక్షయ్ సార్‌కు ధన్యవాదాలు. బాలీవుడ్‌లో దాదాపు 650 నుంచి 700 మంది స్టంట్‌మెన్, యాక్షన్ సిబ్బంది ఇప్పుడు బీమా పరిధిలోకి వచ్చారు. ఈ పాలసీలో రూ. 5 నుంచి రూ. 5.5 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స ఉంటుంది.

